# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 14, ఫిబ్రవరి 2026 16 పేజీలు




# మిశ్రమ ఫలితాలు



2 లో..

**కరీంనగర్ కార్పొరేషన్ బిజెపి కైవసం**

**జగిత్యాలలో "చే" కొట్టారు**

**సిరిసిల్ల బిఆర్ఎస్ గెలుపు**

**పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మయం**

**కరీంనగర్ కార్పొరేషన్ "చే"జార్చారు**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన సాధారణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలను అధికారులు శుక్రవారం విడుదల చేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు కార్పొరేషన్లలో (కరీంనగర్, రామగుండం) 166 డివిజన్లు ఉండగా,13 మున్సిపాలిటీలలో (జగిత్యాల, రాయికల్,మెట్పల్లి, కోరుట్ల, ధర్మపురి, సిరిసిల్ల, వేములవాడ, పెద్దపెల్లి, సుల్తానాబాద్,మంథని, చొప్పదండి,హుజురాబాద్ జమ్మికుంట) 341వార్డులు ఉన్నాయి..

**ఫలితాలు ఇలా:**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల మున్సిపాలిటీని బిఆర్ఎస్ పార్టీ,వేములవాడ మున్సిపాలిటీనీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది.. పెద్దపల్లి జిల్లాలో ఒక కార్పొరేషన్ తో పాటు మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. జగిత్యాల జిల్లాలో కోరుట్ల,ధర్మపురి మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రాయికల్, మెట్పల్లిలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు..అదేవిధంగా జగిత్యాల మున్సిపాలిటీలో మాత్రం ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు.. ఇండిపెండెంట్లుగా గెలిచిన అభ్యర్థులను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పదవిని చేజిక్కించుకునే అవకాశాలు



2 లో..

# కాంగ్రెస్ రెబల్స్ హవా

**జగిత్యాల జిల్లాలో 3 మున్సిపాలిటీలు కాంగ్రెస్**

**2 మున్సిపాలిటీలు బిజెపి కి ఛాన్స్**

**జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ , కాంగ్రెస్ రెబల్స్ 35 స్థానాలు గెలుపు**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**
మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపులో అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీల నెలకొనగా తక్కువ ఓట్ల మెజార్టీతోనే అనేకమంది గెలుపొందారు.జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. జగిత్యాల 50 వార్డులు,కోరుట్ల 33 వార్డులు, మెట్పల్లి 26 వార్డులు, రాయికల్ 12 వార్డులు ,ధర్మపురి 15 వార్డులు కాగా మొత్తం ఐదు మున్సిపాలిటీలో 136 వార్డులు ఉన్నాయి. 136 టేబుల్ ఏర్పాటు చేయగా సూపర్వైజర్లు 136 మందిని నియమించారు. అలాగే కౌంటింగ్ అసిస్టెంట్లుగా 272 మందిని ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. జగిత్యాల మున్సిపాలిటీలో గెలుపొందిన అభ్యర్థులు ఒకటో వార్డు చెట్టు గంగాధర్ ఇండిపెండెంట్, రెండో వార్డు దయాల చంద్రకళ శంకర్ ఇండిపెండెంట్,



2 లో..

# ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తా

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**
ప్రజల వద్దకే పాలన తీసుకెళ్తామని, అవినీతి, అక్రమాలకు తావులేకుండా కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేసి చూపిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు,బీజేపీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ ప్రధాని మోదీపై నమ్మకంతో గెలిపించిన కరీంనగర్ ప్రజలకు శిరస్సు వంచి వందనం చేస్తున్నానన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేశాయని, ఓటుకు దాదాపు రూ.7 వేలు ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థులను, నాయకులను ప్రలోభపెట్టేదుకు అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మలేదని చెప్పారు. తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా



2వ పేజీలో...

# సిరిసిల్లలో బీఆర్ఎస్ జయకేతనం...

- మున్సిపాలిటిపై ముచ్చటగా మూడోసారి గులాబి జెండా
- ఎన్నికల్లో దూసుకుపోయిన కారు
- అత్యధికంగా 27 స్థానాలలో గెలుపు
- సింగిల్ డిజిట్‌కే పరిమితమైన కాంగ్రెస్, బిజెపిలు

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః

# పెద్దపల్లి గడ్డపై పంజా విసిరిన 'చేయి'

**కారు వెనక్కి.. కమలం పక్కకి..**

**కాంగ్రెస్ 27, ఏఐఎఫ్‌బి 5 కైవసం**

**ఇండిపెండెంట్ 2, బిఆర్ ఎస్, బిజెపిలు చేరొకటి** 2లో...

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపాలిటీ సాక్షిగా పంజా విసిరిన చేయి ప్రత్యర్థుల కోటలను బద్దలు కొట్టింది. పెద్దపల్లి గడ్డపై 'హస్తం' సునామీ సృష్టించింది. ప్రత్యర్థులు వేసిన ఎత్తుగడ లను చిత్తు చేస్తూ, అంచనాలను

# మిశ్రమ ఫలితాలు

మొదటి పేజీ తరువాయి..

కనిపిస్తున్నాయి..ఇక కరీంనగర్ జిల్లాలో చొప్పదండి, హుజురాబాద్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా..జమ్మికుంట మున్సిపాలిటీలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు.జమ్మికుంటలో క్యాంప్ రాజకీయాలు నడుస్తున్నట్లు సమాచారం..కరీంనగర్ కార్పొరేషన్ ను బిజెపి కైవసం చేసుకుంది... పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్ లలో 38 కాంగ్రెస్, బిఆర్ఎస్ 13,బిజెపి 1, సిపిఐ 1, ఇండిపెండెంట్ లు 1, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 6 స్థానాలను కైవసం చేసుకున్నారు..కరీంనగర్ కార్పొరేషన్ లో 66 డివిజన్ లు ఉండగా 30 స్థానాలను బిజెపి కైవసం చేసుకుంది..బిజెపి గెలుపులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక పాత్ర పోషించారు. రెండవ స్థానంలో కాంగ్రెస్ 13, బిఆర్ఎస్ 9, ఎంఐఎం 3,ఇతరులు 11స్థానాలల్లో గెలిచారు.. రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ లో చుక్కెదురైందని చెప్పుకోవచ్చు.. నాయకత్వలోపం, సరైన నాయకుడు లేకపోవడంతోనే కరీంనగర్ కార్పొరేషన్ ను చేజార్చుకున్నట్లు బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇక జగిత్యాల మున్సిపాలిటీలో గెలిచిన అభ్యర్థులు చాలావరకు ఇండిపెండెంట్లు ఉండడం, వారు కాంగ్రెస్ రెబల్స్ కావడం విశేషం..కరీంనగర్ కార్పొరేషన్ లో హస్తం నాయకత్వ లోపంతోనే అధికారం చేజార్చుకున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి..ఇక ఇప్పటికైనా రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్ కు బలమైన నాయకత్వం కరీంనగర్, జగిత్యాలలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనప్పటికీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఫలితాలు సరికొత్త చర్చకు దారితీసాయనే చెప్పుకోవచ్చు.

# కాంగ్రెస్ రెబల్స్ హవా

మొదటి పేజీ తరువాయి..

మూడోవాడు ప్రదీప్ కుమార్ కాంగ్రెస్‌నాలుగవ వార్డు క్యాదాస్ నవీన్ కాంగ్రెస్, ఐదో వార్డు వేముల శ్రీనివాస్ బిజెపి, అరవార్డు చీటి లక్ష్మీనారాయణ ఇండిపెండెంట్, ఏడో వాడు కోరుకంటి రాము బి ఆర్ ఎస్, 8 అవార్డు తోట హరీష్ బి ఆర్ ఎస్, 9 వార్డు వారణాసి మల్లవ్వ తిరుమలయ్య ఇండిపెండెంట్, 10 వార్డ్ షేక్ చాంద్ భాష కాంగ్రెస్, 12వ వార్డు బోయినపల్లి ప్రశాంత రావు, 13 వార్డ్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ బిజెపి రెబల్, 14 వార్డు బొల్లారపు స్వప్న ఇండిపెండెంట్, 15 వార్డు అల్లల సరిత రమేష్ రావు కాంగ్రెస్, 16 వర్డ్ దోమల రాజకుమార్ కాంగ్రెస్, 17 వార్డ్ కమలుద్దీన్ కాంగ్రెస్, 18 వార్డ్ కూతురు శేఖర్ కాంగ్రెస్, 19 వార్డ్ ఏనుగుల లావణ్య ఇండిపెండెంట్, 20 వార్డ్ కూతురు రాజేష్ కాంగ్రెస్, 21 సిరికొండ పద్మ సింగారావు కాంగ్రెస్, 22 వార్డ్ అరవ లక్ష్మి ఎసి ఎస్ రాజు బిజెపి రెబెల్, 23 వార్డు సుంకేటి మమత రెడ్డి రాము ఇండిపెండెంట్, 24 వ వార్డు మ్యానపురి పవిత్ర మహేష్ ఇండిపెండెంట్ , 25 వార్డు సామల జమున ఇండిపెండెంట్, 26 వార్డు పులి రామ శ్రీధర్ బిజెపి రెబెల్, 27వ వార్డు జుంబర్తి గంగా లక్ష్మీ రాజకుమార్, 28, అవార్డు బైరేని భాగ్య ఇండిపెండెంట్, 29 తోపారేపు లావణ్య రజనీకాంత్ కాంగ్రెస్, 30 వార్డు సహి నా బేగం కాంగ్రెస్, 31 వార్డు ఎండి రజియొద్దీన్ ఎంఐఎం, 32 వార్డు బడుగు పద్మ కాంగ్రెస్, 33 వార్డు పంబాల సుజాత కాంగ్రెస్, 34 వార్డు డాక్టర్ యాయుబుఖాన్ ఎంఐఎం, 35 వార్డు జన్నత్ పర్వీన్ ఇండిపెండెంట్, 36 వార్డుకోరా జయ గంగ మల్లు కాంగ్రెస్, 37 వార్డు కొక్కుల అనిత గంగాధర్ బిజెపి, 38 వార్డు పిట్ట ధర్మరాజు కాంగ్రెస్, 39 వార్డు బోల్సాని శ్రీనివాస్ కాంగ్రెస్, 40 అడ్వాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్, 41 వార్డు గుండారపు సాయికిరణ్ కాంగ్రెస్, 42 వార్డు నిమ్మల నాగరాజు బిజెపి, 43 సమీండ్ల వాణి శ్రీనివాస్ కాంగ్రెస్, 44వ వార్డు అవారీ పవిత్ర శివ కేశవ బాబు బి, 45 గట్టుపల్లి మానస జ్ఞానేశ్వర్ బిజెపి, 46 వార్డు హనీఫ్ కుతేజ ఇండిపెండెంట్, 47 వార్డు మమ్మద్ వసీపుద్దీన్ అన్సారి కాంగ్రెస్, 48 వార్డు కొండ అరుణ లక్ష్మణ్ బిజెపి, 49 సిరిపురం శ్రీలత శ్రీనివాస్ బిజెపి, 50 అవార్డు ములస్తం లావణ్య మహేష్ కాంగ్రెస్ లు కౌన్సిలర్లుగా గెలుపొందారు.కాగా జగిత్యాల మున్సిపాలిటీలో 50 స్థానాలకు గాను 16 మంది కౌన్సిలర్లుగా కాంగ్రెస్ బీఫామ్ తీసుకొని ఎమ్మెల్యే సంజయ్ వర్గం నుండి గెలుపొందారు. అలాగే మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి చెందిన కాంగ్రెస్ పార్టీ రెబల్గా 10 గెలుపొందగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ తీసుకున్న 7 వ్యక్తులు కౌన్సిలర్లుగా గెలుపొందారు . అలాగే బీజా పార్టీకి చెందిన ఆరుగురు వ్యక్తులు గెలుపొందగా బిజెపి పార్టీ రెబల్గా మరో ముగ్గురు గెలుపొందారు బిఆర్ఎస్ పార్టీ చెందిన నలుగురు వ్యక్తులు గెలుపొందాగా ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి చెందిన 2వ్యక్తులు ఇండిపెండెంట్గా గెలుపొందారు. అలాగే కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు 18 మంది టిఆర్ఎస్ పార్టీ నుండి 8 మంది బిజెపి నుండి 6 అభ్యర్థులు కౌన్సిలర్గా గెలుపొందారు. కోరుట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థి చైర్మన్గా స్థానాన్ని దక్కించుకున్నారు. అలాగే మెట్పల్లి మున్సిపాలిటీ నుండి 26 కౌన్సిలర్ స్థానాలకు గాను బిజెపి 10, కాంగ్రెస్ 6 ,బిఆర్ఎస్ 6 ,ఇండిపెండెంట్ లు నలుగురు కౌన్సిలర్గా గెలుపొందారు. రాయికల్ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బిజెపి పార్టీ నలుగురు ఇండిపెండెంట్ లతో కలుపుకొని చైర్మన్ స్థానాన్ని సాధించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రాయికల్ మున్సిపాలిటీలో 12 కౌన్సిల్ స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 3 గెలుచుకోగా బిఆర్ఎస్ 3 గెలుచుకోగా బిజెపి 6 కోసం ఆరు స్థానాలు గెలుచుకున్నది . రైకల్ మున్సిపాలిటీలో చైర్మన్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడానికి ఒక కౌన్సిలర్ అవసరముండగా ఇతర పార్టీల నుండి తీసుకోవడానికి మంతనాలు జరిపే చైర్మన్ స్థానం బిజెపి కైవసం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. ధర్మపురి మున్సిపాలిటీలో 15 కౌన్సిలర్ స్థానాలకు గాను మొత్తం 15 కాంగ్రెస్ పార్టీ గెలుపొందాగా ఇతర పార్టీల నుండి ఒక్క స్థానం కూడా గోల్కొండ లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ధర్మపురి మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి చైర్మన్ కానున్నారు. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలో హోరాయిగా జరిగిన కౌన్సిలర్ ఓట్ల లెక్కింపులో జగిత్యాల ధర్మపురి , కోరుట్ల మూడు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేసుకో గా రెండు మున్సిపాలిటీలు రాయికల్ మెట్పల్లి బిజెపి కైవసం చేసుకోనున్నాయి.

# సిరిసిల్లలో బిఆర్ఎస్ జయకేతనం...

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

సిరిసిల్ల మున్సిపాలిటిలో బిఆర్ఎస్ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మున్సిపల్ ఎన్నికల పలితాల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ విజయాన్ని సాదించింది. ప్రతిపక్ష పార్టీలైన అధికార కాంగ్రెస్, బిజెపి పార్టీలు కేవలం సింగిల్ డిజిట్ స్థానాలకే పరిమితమయింది. సిరిసిల్లలో బిఆర్ఎస్ ప్రభంజనంతో మొత్తం 39 వార్డుల్లో 27 స్థానాలను బిఆర్ఎస్ అభ్యర్థులు కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీని సాధించారు. అధికారంలో ఉన్నప్పటికి కాంగ్రెస్ పార్టీ, బలమైన పోటీ ఇస్తుందనుకున్న బిజెపి పార్టీలు కూడ విడివిడిగా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కాంగ్రెస్ 06, బిజెపి 05, స్వతంత్ర అభ్యర్థి ఒకరు ఎన్నికల్లో గెలుపొందారు. మున్సిపల్ విజయంతో తన సొంత నియోజకవర్గంమైన సిరిసిల్లలో కల్వకుంట్ల తారకరామరావుకు ఉన్న పట్టు మరోసారి నిరూపితమైంది. మున్సిపాలిటీపై ఘనవిజయం సిరిసిల్ల గడ్డా...కెటిఆర్ అడ్డాగా మారిపోయింది. సిరిసిల్ల పేరు వినగానే రాజకీయ వర్గాల్లో వినిపించే మొదటి పేరు కెటిఆర్. గత దశాబ్ద కాలంగా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ తనదైన ముద్ర వేసుకున్న కెటిఆర్ నాయకత్వంలో సిరిసిల్ల మున్సిపాలిటీ మరోసారి వార్తల్లో నిలిచింది. మున్సిపల్ ఎన్నికల పలితాలు శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని సినారె కళామందిరంలో ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపును ప్రారంబించారు. మొదటగా పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించారు. ఆ తరువాత 39 వార్డులకు సంబందించిన ఓట్లను లెక్కించగా బిఆర్ఎస్ అభ్యర్థులు లీడ్‌లో ఉండడం కనిపించింది. బిఆర్ఎస్



అభ్యర్థులు ఊహించినకంటే అధికంగా మున్సిపల్ స్థానాలు గెలుపొందారు. ఓట్ల లెక్కింపు మధ్యలోనే ఓడిపోయే అభ్యర్థులు వెళ్లిపోయారు. బిఆర్ఎస్ భారీగా మున్సిపల్ స్థానాలను కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఊత్సాహం కనిపించింది. ఒకటవ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి బూర బాలు, 2వ వార్డులో వేముల రాములు (బిఆర్ఎస్) 3వ వార్డులో జిందం కళాచక్రపాణి (బిఆర్ఎస్) 4వ వార్డులో లాయక్ సుల్తానా (కాంగ్రెస్) 5వ వార్డులో దార్నం అరుణ లక్ష్మినారాయణ (బిఆర్ఎస్) 6వ వార్డులో దూడం రజని (బిఆర్ఎస్) 7వ వార్డులో ఎర్రం వెంకటరాజం (బిజెపి) 8వ వార్డులో లింగంపెల్లి బాగ్యలక్ష్మి సత్యనారాయణ (బిఆర్ఎస్) 9వ వార్డులో దొంతినేని కళ్యాణి అశోక్ రావు (బిఆర్ఎస్) 10వ వార్డులో బొలగం వైష్ణవి నాగరాజు (స్వతంత్ర)11వ వార్డులో మామిడాల మహేష్ (బిజెపి) 12వ వార్డులో మొగిలి నాగరాజు (బిఆర్ఎస్) 13వ వార్డులో బుర్ర నారాయణ గౌడ్ (బిఆర్ఎస్) 14వ వార్డులో వెంగళ లీల లక్ష్మినర్సయ్య (కాంగ్రెస్) 15వ వార్డులో కూర బాగ్యలక్ష్మీ (బిఆర్ఎస్) 16 వార్డులో గుడ్ల శ్రీనివాస్ (బిఆర్ఎస్) 17వ వార్డులో గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ (బిఆర్ఎస్) 18వ వార్డులో మేరుగు మంజుల (బిజెపి) 19వ వార్డులో బొద్దుల శ్రీనివాస్ (కాంగ్రెస్ ) 20వ వార్డులో సాగల హరిప్రసాద్ (బిఆర్ఎస్) 21వ వార్డులో ఎలుక వెంకటేశం (బిఆర్ఎస్) 22వ వార్డులో లింగంపెల్లి గంగరాజు (కాంగ్రెస్) 23వ వార్డులో ఆడెపు చంద్రకళ (కాంగ్రెస్) 24వ వార్డులో బూర మల్లిఖార్జున్ (బిఆర్ఎస్) 25వ వార్డులో బింగి రాంబాబు (బిఆర్ఎస్) 26వ వార్డులో నెల్లుట్ల నరేష్ (బిఆర్ఎస్) 27వ వార్డులో కాసర్ల పద్మ (బిఆర్ఎస్) 28వ వార్డులో అడిచెర్ల రూప సాయి (బిఆర్ఎస్) 29వ వార్డులో గెంట్యాల శ్యామల శ్రీనివాస్ (బిఆర్ఎస్) 30వ వార్డులో మంచె రేణుక శ్రీనివాస్ (బిఆర్ఎస్) 31వ వార్డులో పాసికంటి రమ్మ (బిఆర్ఎస్) 32వ వార్డులో కూరపాటి శ్రీశైలం (కాంగ్రెస్) 33వ వార్డులో కొండ వర్షిణి (బిజెపి) 34వ వార్డులో దార్ల సందీప్ (బిఆర్ఎస్) 35వ వార్డులో బత్తుల రమేష్ (బిఆర్ఎస్) 36వ వార్డులో కల్లూరి రేణుక రాజు (బిఆర్ఎస్) 37వ వార్డులో ఊరగొండ లక్ష్మీ (బిజెపి) 38వ వార్డులో రిక్కుమల్లె రజిత సంపత్ (బిఆర్ఎస్) 39వ వార్డులో ఆకుల స్వప్న చిన్నా (బిఆర్ఎస్)లు విజయం సాదించారు. మొత్తం 39 వార్డులకు 27 బిఆర్ఎస్, 06 కాంగ్రెస్, 05 బిజెపి ఒకరు స్వతంత్ర అభ్యర్థి విజయం సాదించారు. ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలుపొందగానే కొత్తబస్టాండ్ ప్రధాన రహదారిపై నాయకులు, కార్యకర్తలు కేరింతలు కొట్టారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితేలు లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు.

# ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తా

మొదటి పేజీ తరువాయి..

ఎగరేసి రికార్డు సృష్టించామన, హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేస్తామన్నారు. కార్పొరేషన్ విజయం మహాశక్తి అమ్మవారికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. కష్టపడి పనిచేసిన బీజేపీ కార్యకర్తలకు, బీజేపీ అభ్యర్థులను ఆదరించిన కరీంనగర్ ప్రజలకు అభివాదం తెలిపారు. పార్టీని నమ్ముకుని, నామినేషన్లను ఉపసంహరించుకుని పనిచేసిన బీజేపీ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలిస్తామన్నారు. బీజేపీ విజయంతో కరీంనగర్ అంతటా కాషాయ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. అనంతరం బండి సంజయ్ ను భుజంపై ఎత్తుకుని బీజేపీ శ్రేణులు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు .

# పెద్దపల్లి గడ్డపై పంజా విసిరిన 'చేయి'

మొదటి పేజీ తరువాయి..

తలకిందులు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. 36 వార్డుల కోటలో ఏకంగా 27 వార్డులను కొల్లగొట్టి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. రావడం ఆలస్యం కావచ్చేమో గానీ.. రావడం మాత్రం గట్టిగా ఉంటుంది" అన్నట్టుగా కాంగ్రెస్ తన పంజా పవర్ ఏంటో చూపించింది. ఈ ఎన్నికల్లో కారు వేగం తగ్గగా, కమలం కనుమరుగైంది.. ఇక ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ గ్యాప్‌లోకి వచ్చి ఐదు స్థానాలు దక్కించుకోగా, ఇద్దరు ఇండిపెండెంట్లు తమ ఉనికిని చాటుకున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పెద్దపల్లి పట్టణం సరికొత్త చరిత్రను లిఖించింది. ఒకప్పుడు హోరాహోరీగా సాగుతుందనుకున్న పోరు కాస్తా.. కాంగ్రెస్ ఏకపక్ష వేటగా మారిపోయింది. 36 వార్డులకు గాను 27 చోట్ల హస్తం పార్టీ అభ్యర్థులు జయకేతనం ఎగురవేసి, ప్రత్యర్థులకు కనీసం పోటీ ఇచ్చే అవకాశం కూడా ఇవ్వలేదు.

**ఈ మహా సంగ్రామంలో విజేతలుగా వీరే !**

01వ వార్డులో పూరెల్ల శైలజ (కాంగ్రెస్), 02వ వార్డులో పస్తం లక్ష్మి (కాంగ్రెస్), 03వ వార్డులో మొలుగూరి కమల్ (కాంగ్రెస్), 04వ వార్డులో కొమ్ము సుధాకర్ (కాంగ్రెస్), 05వ వార్డులో గుజ్జుల కుమార్ (కాంగ్రెస్) తమ విజయకేతనాన్ని ఎగురవేశారు. 06వ వార్డులో వెన్నం సుజాత (బిఆర్ ఎస్) తన పట్టు నిలుపుకోగా, 07వ వార్డులో ఈర్ల స్వరూప (కాంగ్రెస్) గెలుపొందారు. 08వ వార్డులో ఫర్జానా నాజ్ (ఇండిపెండెంట్) సత్తా చాటగా, 09వ వార్డులో నదీమ్ (కాంగ్రెస్), 10వ వార్డులో అక్కేపెల్లి సుజాత (కాంగ్రెస్), 11వ వార్డులో పూదరి అనూష (కాంగ్రెస్), 12వ వార్డులో దొడ్డుపల్లి జగదీష్ (కాంగ్రెస్) విజయఢంకా మోగించారు. వరుసగా 13వ వార్డులో పాగల శ్రీకాంత్ (కాంగ్రెస్), 14వ వార్డులో అస్లాం పర్వేజ్ (కాంగ్రెస్) గెలవగా, 15వ వార్డులో పెంజర్ల రాకేష్ (బీజేపీ) కమలం జెండాను నిలబెట్టారు. 16వ వార్డులో నందిని శ్రీనివాస్ (కాంగ్రెస్), 17వ వార్డులో తోట ఫణీంద్ర (కాంగ్రెస్) విజయం సాధించగా, 18వ వార్డులో కొలిపాక సంపత్ (ఏఐఎఫ్‌బి) తన సత్తా చాటారు. 19వ వార్డులో నల్లాల పద్మ (కాంగ్రెస్) గెలవగా, 20వ వార్డులో గణపతి నిర్మల (ఏఐఎఫ్‌బి) గెలుపొందారు. 21వ వార్డులో నూగిళ్ళ మల్లయ్య (కాంగ్రెస్), 22వ వార్డులో ఉప్పు స్వరూప (కాంగ్రెస్) విజయకేతనం ఎగురవేశారు. 23వ వార్డులో జడల సురేందర్ (ఏఐఎఫ్‌బి) గెలవగా, 24వ వార్డులో కొట్టే స్వరూప (కాంగ్రెస్) విజయం సాధించారు. 25వ వార్డులో శాహనజ బేగం (ఇండిపెండెంట్) స్వతంత్రంగా గెలిచి షాక్ ఇచ్చారు. 26వ వార్డులో సుదమల్ల అమ్రేష్ (కాంగ్రెస్), 27వ వార్డులో ఉనుకొండ సరస్వతి (కాంగ్రెస్), 28వ వార్డులో తూముల లత (కాంగ్రెస్), 29వ వార్డులో ఇల్లందుల రజని (కాంగ్రెస్) హస్తం జెండాను రెపరెపలాడించారు. 30వ వార్డులో సాజిదా భాను (ఏఐఎఫ్‌బి) విజయం సాధించగా, 31వ వార్డులో మంథని నర్సింగ్ (కాంగ్రెస్), 32వ వార్డులో తిర్రీ శ్రీలత (కాంగ్రెస్) గెలుపొందారు. 33వ వార్డులో గంగుల సంధ్యారాణి (ఏఐఎఫ్‌బి) తన ఉనికి చాటగా, చివరి మూడు వార్డులైన 34లో అష్రఫ్ (కాంగ్రెస్), 35లో దేవానంధి రమాదేవి (కాంగ్రెస్), 36లో మాస్కాన్ నాజ్ నయ్యర్ (కాంగ్రెస్) భారీ మెజారిటీతో విజయం సాధించారు.మొత్తంగా 36 వార్డులకు గాను కాంగ్రెస్ 27 స్థానాలను కైవసం చేసుకుని రికార్డు సృష్టించగా, ఏఐఎఫ్‌బి 5, ఇండిపెండెంట్లు 2, బిఆర్ ఎస్ 1, బీజేపీ 1 స్థానానికి పరిమితమయ్యాయి. 'రికార్డులు తిరగరాయాలన్నా.. అడ్డాను మార్చాలన్నా అది కాంగ్రెస్‌కే సాధ్యం' అని పెద్దపల్లి ఓటర్లు ఈ తీర్పు ద్వారా నిరూపించారు. పట్టణమంతా ఇప్పుడు హస్తం పార్టీ కార్యకర్తల నినాదాలు, బాణాసంచా మోతతో దద్దరిల్లుతోంది.

**చాపచుట్టేసిన కారు.. వాడిపోయిన కమలం!**

ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షాలు కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయాయి. కేవలం 06వ వార్డులో వెన్నం సుజాత (బిఆర్ ఎస్), 15వ వార్డులో పెంజర్ల రాకేష్ (బీజేపీ) మాత్రమే గెలిచి తమ ఉనికిని చాటుకున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ రెండు పార్టీలకు పెద్దపల్లి ఓటర్లు కోలుకోలేని షాక్ ఇచ్చారు. ఇక గ్యాప్‌లో దూసుకొచ్చిన ఏఐఎఫ్‌బి 5 స్థానాల్లో (18వ వార్డులో కొలిపాక సంపత్, 20లో గణపతి నిర్మల, 23లో జడల సురేందర్, 30లో మక్సుదా బేగం, 33లో గంగుల సంధ్యారాణి) విజయం సాధించి రెండో పెద్ద శక్తిగా అవతరించింది.

**పెద్దపల్లి పీఠంపై 'చేయి' ముద్ర!**

మొత్తం 36 స్థానాలకు గాను కాంగ్రెస్ 27 స్థానాలు సాధించడంతో మున్సిపల్ చైర్మన్ పీఠం హస్తం వశమైంది."ఇది కేవలం విజయం కాదు.. పెద్దపల్లి ఆత్మగౌరవ గెలుపు" అని స్థానిక నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. పట్టణమంతా బాణాసంచా మోత, కార్యకర్తల కేకలతో పండుగ వాతావరణం నెలకొంది. ప్రత్యర్థులు కనీసం డబుల్ డిజిట్ స్కోరు కూడా దాటలేకపోవడం కాంగ్రెస్ వ్యూహరచనకు నిదర్శనం.

# ప్రజల నమ్మకం..దేవుడి ఆశీస్సులే గెలుపుకు కారణం

### మున్సిపల్ ఎన్నికల విజయం మరింత బాధ్యత పెంచింది

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డ్ లలో తమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని, ఇట్టి విజయానికి ధర్మపురి ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకంతో పాటు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులే కారణమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2009 నుండి ధర్మపురి నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ ఉంటున్నానని, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ప్రజలతో ఎలా ఉన్నానో, ప్రస్తుతం మంత్రిని అయ్యాక సైతం అలాగే ఉన్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశానని, అందులో భాగంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఆశీర్వదించి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించారని,ఇట్టి గెలుపుతో ప్రజల సంక్షేమం కోసం తాను మరింత కృషి చేయాల్సిన బాధ్యత పెరిగిందని అన్నారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఇటీవలే ధర్మపురి పట్టణంలో నిర్మాణం కోసం పనులు ప్రారంభించడం జరిగిందని అలాగే ఇంటిగ్రేటెడ్ కళాశాల ఏర్పాటు కోసం పనులు ప్రారంభించామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పుడు మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ తనను చాలా సందర్భాలలో హేళన చేసి మాట్లాడారని, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వాటిని భరించానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ హయంలో లాగ అధికారాన్ని దుర్వినియోగం చేయలేదని, ఏకగ్రీవం కోసం వారిలాగా ఎవరిపై ఒత్తిడి చేయలేదని అన్నారు. ప్రజల మద్దతుతో మరింత సేవ చేయడం కోసం అంకిత భవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# గంజాయి కేసులో నిందితుడికి ఐదు ఏళ్లు కారాగార శిక్ష

రామగిరి ప్రభాతవార్త:

రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎన్ డీ పి ఎస్ కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ జిల్లా పెద్దపల్లి సెషన్స్ కోర్టు, శుక్రవారం వెలువరించింది. 2020 అక్టోబర్ 3న పన్నూర్ గ్రామ పరిసరాల్లోని జేఎన్టీయూ కాలేజ్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న మాలోత్ మణికంఠ (27), సెంటినరీ కాలనీ, పెద్దపల్లి జిల్లా నివాసిని పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని బ్యాగులో 1.5 కిలోల డ్రై గంజాయి లభించింది. తహసీల్దార్ సమక్షంలో స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేశారు.కేసు విచారణ అనంతరం న్యాయమూర్తి కె. సునీత నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధించారు. కేసును అప్పటి ఎస్ఐ ఎ.మహేందర్ దర్యాప్తు చేయగా, ప్రభుత్వ న్యాయవాది దొంకెన రవి వాదనలు వినిపించారని వివరించారు. నిందితుడికి శిక్షపడేలా సమర్థవంతంగా కృషి చేసిన పోలీస్ మరియు ప్రాసిక్యూషన్ సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# ఓటు వేయడానికి వచ్చి వెళ్తూ యువకుడు అదృశ్యం

### ఆందోళనలో కుటుంబ సభ్యులు

మహాదేవపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఓటు వేయడానికి స్వగ్రామానికి వచ్చిన ఓ యువకుడు తిరిగి వెళ్తూ అదృశ్యమైన ఘటన మహాదేవపూర్ మండల పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను మహాదేవపూర్ ఎస్.ఐ. కె. పవన్ కుమార్ వెల్లడించారు.మండలంలోని ఎనుకపల్లి గ్రామానికి చెందిన సల్పాల రామకృష్ణ (26), యాదవ కులానికి చెందిన యువకుడు. ఇతడు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. గత ఏడాది (2025) డిసెంబర్ 17వ తేదీన జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి రామకృష్ణ హైదరాబాద్ నుండి స్వగ్రామమైన ఎనుకపల్లికి వచ్చాడు. ఓటు వేసిన అనంతరం అదే రోజు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరాడు.అయితే, గ్రామం నుండి వెళ్ళినప్పటి నుండి రామకృష్ణ తన కుటుంబ సభ్యులతో ఎటువంటి సంప్రదింపులు జరపలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అతడి ఫోన్‌కు ఎన్నిసార్లు ప్రయత్నించినా స్పందన లభించలేదు. హైదరాబాద్‌లో మరియు బంధుమిత్రుల వద్ద గాలించినా నేటికీ రామకృష్ణ ఆచూకీ లభ్యం కాలేదు.తమ్ముడు కనిపించకుండా పోవడంతో రామకృష్ణ అన్న రమేష్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. పవన్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.

# గిరిజన విద్యార్థులకు బోధించడం అదృష్టం

### ఆర్ సి ఓ టి.హరి సింగ్ బాలుర

### కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుక

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

గిరిజన గురుకుల బాలుర కళాశాల కాటారంలో ఘనంగా వీడ్కోలు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల స్వీయ క్రమశిక్షణ, అభివృద్ధి, దేశ ప్రగతిపై దృష్టి సారించారు. ఈ సందర్భంగాఆర్‌సిఓ టి. హరిసింగ్ మాట్లాడుతూ..గిరిజన విద్యార్థులకు చదువు చెప్పడం తన అదృష్టమని, వారి అభివృద్ధి దేశ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ములుగు డిసిఓ శ్రీనివాసరెడ్డి, గిరిజన సంస్థలో చదివి ఉన్నత స్థాయికి చేరి తన పాఠశాలకు రూ.1.30 కోట్లు విరాళం ఇచ్చిన విద్యార్థి గొప్ప మనసును చాటుకున్నాడని, ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రస్తావించారు. ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి మాట్లాడుతూ.. స్వీయ క్రమశిక్షణ విద్యార్థుల అభ్యున్నతికి మేలు చేస్తుందని, బోర్డు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధ్యమని, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ అనివార్యమని తెలిపారు.కాటారం ఎంఐఓ మాట్లాడుతూ..గురుకుల విద్య అత్యున్నతంగా ఉంటుందని ప్రత్యక్షంగా చూసి వారి ఆదరాభిమానాలు మరువలేనివని కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలువిద్యార్థులు ఉపన్యాసాలు, నాటికలు, మిమిక్రీ, పాటలు, నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి, గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఎన్ నాగలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ ఎం. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, అధ్యాపకులు వేల్పుల సంపత్, నాగమణి, గోపాలకృష్ణ, స్వప్న, సంతోష్, కృష్ణమాచారి, ఉపాధ్యాయులు రాజయ్య, నరేష్, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్, శ్రావణకుమార్, నరసింహ, రాజు, హరిప్రసన్, నీలిమ, పద్మ, పీడి. మహేందర్, పీఇటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, బోధనేతర సిబ్బంది గట్టు రవీందర్, అల్లం మల్లయ్య, పెండ్యాల సత్యనారాయణ, మధు, శ్రీనివాస్, స్వామి నాయక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు రక్షణ కవచం

### మహదేవపూర్ ఎస్సై కె. పవన్ కుమార్

మహాదేవపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు రక్షణ కవచంలా పనిచేస్తాయని మహాదేవపూర్ ఎస్సై కె. పవన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారానే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. గ్రామంలో జరిగే చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు మరియు అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు కనిపెట్టవచ్చని, ఇది పోలీసుల విచారణకు ఎంతో దోహదపడుతుందని వివరించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, దేవాలయాలు మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత సమన్వయంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి పోలీసు శాఖకు సహకారం అందించాలన్నారు.నేరరహిత సమాజం దిశగా సూరారం గ్రామ ప్రజలు అడుగులు వేయాలని, గ్రామ భద్రత కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండగా తపాలా ప్రమానాల బీమా

### చిద్నేపల్లి గ్రామస్తుడి మరణానికి

### కుటుంబానికి రూ. 2 లక్షల బీమా మంజూరు

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కాటారం మండలం చిద్నేపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి బాపు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారు చిద్నేపల్లి పోస్టాఫీసులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా పాలసీ (సంవత్సరానికి రూ.436 ప్రీమియం) తీసుకోవడంతో, బీమా కింద వారి కుటుంబానికి రూ.2 లక్షలు మంజూరు కావడం జరిగింది. రేగులగూడెంలో చెక్కులు అందజేస్తు, దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు తపాలా సిబ్బంది రేగులగూడెం గ్రామంలో అందజేశారు.

**ప్రతి అర్హ కుటుంబ సభ్యుడు బీమా చేయాలి..**

**పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తొర్తి రాజేష్**

ఈ సందర్భంగా పెద్దపల్లి పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తొర్తి రాజేష్ మాట్లాడుతూ..ప్రతి కుటుంబంలో అర్హత కలిగిన (18 నుంచి 50 సంవత్సరాల మధ్య) ప్రతి ఒక్కరూ ఈ బీమా చేసుకోవాలని సూచించారు. మరణాన్ని ఎదుర్కొన్న కుటుంబాలకు ఇది గొప్ప ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. కీలక సిబ్బందిని అభినందించారు. అలాగే, ఈ బీమా పాలసీని వివరించి చేసిన బీపీఎం చీర్ల సంధ్య, ఏబీఎం కోరకొప్పుల మహేష్‌లను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ బీపీఎంలు కుదుదుల కిస్టయ్య, మల్లయ్య, హరీష్, జానీ, అఖిల పాల్గొన్నారు.

# అనాథలైన చిన్నారులకు అండగా గారెపెల్లి గ్రామస్తులు

### రూ. 22,500 ఆర్థిక సాయం అందజేత

కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



కన్నవారిని కోల్పోయి అనాథలైన చిన్నారులకు గారెపెల్లి గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు మానవత్వాన్ని చాటుకున్నారు. జక్కు నర్సింలు కాలనీకి చెందిన జాడి హరిక, వివేక్ అనే చిన్నారులు గత కొన్ని రోజుల క్రితం తమ తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ చిన్నారుల పరిస్థితిని చూసి చలించిన స్థానికులు వారికి అండగా నిలిచారు.గ్రామంలోని సుమారు 29 మంది దాతలు (పెద్దలు, వ్యాపారస్తులు) కలిసి సేకరించిన రూ. 22,500/ నగదును ఆ చిన్నారులకు అందజేశారు. ఈ నగదు వారి తక్షణ అవసరాలకు మరియు భవిష్యత్తుకు కొంత మేర ఆసరాగా నిలుస్తుందని గ్రామస్తులు ఆకాంక్ష ంచారు.

# గుంటూరుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

చిట్యాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో జిల్లా పశు గణనాభివృద్ధి సంస్థ, పశుసం వర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స అందించడం జరిగిందని పశు వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకన్న తెలిపారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గుంటిపల్లి నాగమల్లేశ్వర్ రావు, ఉప సర్పంచ్ ముద్దన నాగరాజు లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. పశు వైద్య శిబిరంలో 52 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్నుపాలు తాగించడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు, 24 గంటల లోపు దూడకు టిటి ఇంజక్షన్ వేయించాలని, దీనివలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతి రైతు పశుగ్రాసం కోసం కొత్త స్థలాన్ని కేటాయించి పచ్చి గడ్డిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చల్లగరిగ పశు వైద్యాధికారి అప్పని అజయ్, గోపాలమిత్ర సూపర్ వైజర్ ప్రకాష్ రెడ్డి, ఎల్ ఎ సి దివ్య, సిబ్బంది సుజాత, కర్ణాకర్, గోపాల మిత్రులు లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు అవగాహన సదస్సు

**భీమారం, ప్రభాతవార్త:**

భీమారం మండల కేంద్రంలో ఆరాధ్య ఫెర్టిలైజర్, వినూత్న అగ్రోటెక్ సంస్థల ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్న అగ్రోటెక్ సంస్థ జనరల్ మేనేజర్ పి. రాజిరెడ్డి మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులను విచ్చలవిడిగా వినియోగించకుండా, సేంద్రియ ఎరువులను ప్రోత్సహిస్తూ నేల ఆరోగ్యాన్ని మెరుగుపర్చాలని సూచించారు. అవసరానికి మించి పిచికారీ చేయకుండా శాస్త్రీయ పద్ధతులు పాటించాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్ ప్రాంత మేనేజర్ కోట నరేష్ మాట్లాడుతూ రైతుల పంటల సమస్యలకు సమగ్ర పరిష్కారాలు అందించేందుకు క్షేత్రస్థాయి



సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సిబ్బంది సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జగిత్యాల జిల్లా మేనేజర్ గుడిపెల్లి అనూక్ మాట్లాడుతూ సంస్థ గత 30 సంవత్సరాలుగా రైతుల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందిస్తున్నదని తెలిపారు. యోధ సేంద్రియ ఎరువులు, జీవ రసాయన మందులు, ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటి నాణ్యమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తున్నామన్నారు. ఆరాధ్య ఫెర్టిలైజర్ ప్రతినిధి రాకేష్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో సంస్థను స్థాపించానని, భవిష్యత్తులోనూ సేవలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. వినూత్న సంస్థ ఉత్పత్తులు ఉపయోగించిన పలువురు రైతులు తమ పంటల్లో మంచి ఫలితాలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం లక్కీ డ్రా నిర్వహించి రైతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమారం సర్పంచ్ చెక్కపెల్లి సంజీవ్, ఉప సర్పంచ్ దామెర పరమేశ్, కమ్మరిపేట సర్పంచ్ కోటగిరి లింగన్న, ఉప సర్పంచ్ రాంరెడ్డి, అలాగే సంస్థ ప్రతినిధులు మహేందర్, భార్గవ్, నర్సయ్య, వంశీ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో కొత్తగా ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు రైతులు ముందుకు రావాలని ఎంపీడీవో రామకృష్ణ, జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా రైతు నేమిళ్ల ఆనందం తోటలలో మొక్కలు నాటక వాటిని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొత్తగా ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరుతూ ఆయిల్ పామ్ వలన కలిగే లాభాలను వివరించారు. ఆయిల్ పామ్ సాగు మేలుకువలు నీటి మరియు ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లోహియా కంపెనీ ప్రతినిది వనోజ్ రెడ్డి, ఏఈవో రాఘవేంద్ర హెఈయో అన్వేష్, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పడిన పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారుజిల్లా కేంద్రం లోని ఎస్ కే ఎన్ ఆర్ కళాశాలలో నిర్వహించబడుతున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా జరుగుటకు కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. భద్రత ఏర్పాట్లను ఎస్పీ గారు పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ కేంద్ర పరిసర ప్రాంతాలలో పటిష్ట భద్రతను ఏర్పాటు చేసి, అనుమతి పొందిన సిబ్బంది మరియు ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించే విధంగా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా కొనసాగుతుందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలలో 163 బి ఎన్ ఎస్ ఎస్(144 సెక్షన్) అమలు చేస్తున్నామని అన్నారు.

## కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబరాలు

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల్లో 15 స్థానాలకు అలాగే పెద్దపల్లి జిల్లాలోని 27 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా అబ్బాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోస్కుల రాజేంద్రప్రసాద్, గన్ను రాజిరెడ్డి, జక్కని మల్లేశం, భూమల అంజి, ఐలయ్య, మేకల రవి, కంబాల రవితేజ, నరసింగం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆలయ చైర్మన్, ఈవోను సన్మానించిన అంబుజా ప్రతినిధులు

**ఓదెల, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అంబుజా సిమెంట్ ప్రతినిధులు అనుదీప్, సురేష్, దిలీప్, డీలర్ గడిగొప్పుల సంతోష్, వంశీలు అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్యను, ఆలయ ఈవో బి.సదయను శాలువాలతో ఘనంగా సన్మానించినారు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు

## బేగంపేటలో నూతన అంగన్వాడి కేంద్రానికి శంకుస్థాపన

**రామగిరి ప్రభాతవార్త**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో శుక్రవారం నూతన అంగన్వాడి కేంద్రానికి గ్రామ సర్పంచ్ మంతెన చంటి శంకుస్థాపన చేశారు. ఇది గ్రామంలో ఆరవ అంగన్వాడి సెంటర్ కావడం హర్షనీయమని చిన్నారుల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామానికి నూతన అంగన్వాడి కేంద్రం నిర్మాణం జరగడం మా పదేళ్ల కల అని దీన్ని సహకారం చేసిన పంచాయతీ పాలకవర్గానికి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, వార్డు సభ్యులు, అంగన్వాడీ సీడీపీఓ పుష్పలత, పీఆర్ఏఈ వరలక్ష్మి, అంగన్వాడి టీచర్ సుమతి, వీవో అధ్యక్షులు, ఏఎన్ఎం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూలీలు ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలి ఎంపీడీవో వోదెల రామకృష్ణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**



కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని కూలీలకు సూచనలు ఇచ్చి, ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచ్‌తో కలిసి గ్రామ నర్సరీ, పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. సర్పంచ్ భూమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి గంగాజల, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## పల్లె వెలుగు బస్సు సర్వీసు ప్రారంభం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ నుండి కోరుట్ల వరకు (చందుర్తి, మోత్కురావుపేట, భీమారం, మేడిపల్లి మీదుగా) పల్లె వెలుగు బస్సు సర్వీసు ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. గ్రామీణ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌కు స్పందిస్తూ ప్రారంభించిన ఈ బస్సు సర్వీసు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మేడిపల్లి, భీమారం ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుంది. గ్రామీణ ప్రజలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు కీలకమని, ప్రభుత్వం చేపడుతున్న ఈలాంటి చర్యలు ప్రజలకు మరింత మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా బస్సును పూలమాలలతో అలంకరించి స్వాగతం పలుకగా, వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. ఈ కొత్త బస్సు సర్వీసుతో ప్రాంతీయ రవాణా వ్యవస్థలో ఒక కొత్త దశ ప్రారంభమైందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## ఆలయ చైర్మన్, ఈవోను సన్మానించిన అంబుజా ప్రతినిధులు

ఓదెల, ప్రభాతవార్త:




పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అంబుజా సిమెంట్ ప్రతినిధులు అనుదీప్, సురేష్, దిలీప్, డీలర్ గడిగొప్పుల సంతోష్, వంశీలు అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్యను, ఆలయ ఈవో బి.సదయను శాలువాలతో ఘనంగా సన్మానించి నారు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల్లో 15 స్థానాలకు అలాగే పెద్దపల్లి జిల్లాలోని 27 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా అబ్బాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోస్కుల రాజేంద్రప్రసాద్,గన్ను రాజిరెడ్డి,జక్కని మల్లేశం,భూమల అంజి,ఐలయ్య,మేకల రవి, కంబాల రవితేజ,నరసింగం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో ఆరు వార్డుల్లో బీజేపీ గెలుపు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పలు వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 5వ వార్డులో బీజేపీ అభ్యర్థి వేముల శ్రీనివాస్ 572 ఓట్లు సాధించి, తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి గుగ్గిల హరీష్ పై 91 ఓట్ల ఆధిక్యం తో విజయం సాధించారు.37వ వార్డు!!కొక్కు అనిత 665 ఓట్లు సాధించి, బిఆర్ఎస్ అభ్యర్థి వేముల లక్షి ్మపై 269 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.42వ వార్డు నిమ్మల నాగరాజు 640 ఓట్లు సాధించి, స్వతంత్ర అభ్యర్థి చిట్ల ప్రకాష్‌పై 464 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.48వ వార్డు కొండ అరుణ 781 ఓట్లు సాధించి, మహ్మద్ అసిమ్‌పై 471 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.45వ వార్డు గట్టపల్లి మానస 659 ఓట్లు సాధించి, సమీప అభ్యర్థి కప్పల ప్రసన్నారాణిపై 55 ఓట్ల మెజారిటీతో గెలిచారు.49వ వార్డు సిరిపురం శ్రీలత తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి పిప్పరి అనితపై 31 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం దక్కించుకున్నారు.ఈ విజయాలతో ఆయా వార్డుల్లో అభ్యర్థుల అనుచరులు, పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

## జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో 30, 31 వార్డుల్లో ఎంఐఎం అభ్యర్థుల విజయం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 30, 31 వార్డుల నుంచి ఎంఐఎం అభ్యర్థులు విజయం సాధించారు.31వ వార్డు అభ్యర్థి మహమ్మద్ రాజివుద్దీన్ 447 ఓట్లు సాధించి,తన ప్రత్యర్థి హబీబ్ జిలానీపై 229 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.అలాగే,30వ వార్డులో తీవ్ర ఉత్కంఠ నడు!!మమహమ్మద్ అయూబ్ ఖాన్!!విజయం సాధించారు. అయూబ్ ఖాన్ 517 ఓట్లు సాధించగా,తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన అబ్దుల్ ఖయ్యూం 496 ఓట్లు పొందారు.21 ఓట్ల స్వల్ప మెజారిటీతో అయూబ్ ఖాన్ విజేతగా నిలిచారు. ఈ ఫలితాలతో ఎంఐఎం శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి.

# మున్సిపల్‌లో కాంగ్రెస్ జయ కేతనం

(సుల్తానాబాద్) కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. సుల్తానాబాద్ మున్సిపల్ లోని 15 వార్డులలో 12 కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేగా 1 బిజెపి కైవసం చేసుకుంది, మరొకటి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఖాతాలోకి వెళ్లిపోయింది. మరో వార్డు బి.ఆర్.ఎస్ ఖాతాలో జమైంది.(1 వ వార్డు) . అభ్యర్థి ఈర్ల స్వరూప కాంగ్రెస్ కు 620 ఓట్లు పోలు కాగా 277 ఓట్ల తేడాతో విజయం సాధించింది సమీప అభ్యర్థి పసెడ్ల మమత కు 223 ఓట్లు పోలయ్యాయి, మండల రజిత బిజెపి ( 134), చిట్టవేణి రవలి ( 3 ). (2 వ వార్డు). గాజుల రాజమల్లయ్య కాంగ్రెస్ 394 కోట్లు పోలుకాగా 12 తేడాతో విజయం సాధించారు.సమీప అభ్యర్థి కూకట్ల నాగరాజు బిజెపి 382 ఓట్లు, గాజుల అరుణ్ కుమార్ బి ఆర్ ఎస్ 49 ఓట్లు, తోట వెంకటేష్ (10),కామ సంజీవ్ (114).( 3 వ వార్డు). కందునూరి సమత బిజెపి 389 పోలు కాగా11 తేడాతో విజయం సాధించారు. సమీప అభ్యర్థి మమ్మద్ నిషాద్ కాంగ్రెస్ 378 . పోసాని తిరుమల బి ఆర్ ఎస్ 69, సిర్ర స్వప్న 6. (4 వ వార్డు). బిరుదు రాధాకృష్ణ కాంగ్రెస్ 506, ఓట్లు రాగా 157 ఓట్లతో విజయం సాధించారు.సమీప అభ్యర్థి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ బిజెపి 349, గందె మల్లికార్జున్ బి ఆర్ ఎస్ 10 ఓట్లు. (5 వ వార్డు) గరిగే శోభారాణి కాంగ్రెస్ 581 ఓట్లు రాగా ,380 ఓట్లతో విజయం సాధించారు, పారుపల్లి జ్ఞానేశ్వరి బి ఆర్ ఎస్ 201, గజభింకార్ స్వాతి బిజేపీ 32. (6 వ వార్డు). బాకం సాయికిరణ్ యాదవ్ కాంగ్రెస్ 688, ఓట్లు రాగా 573 ఓట్లతో విజయం సాధించారు. .సమీప అభ్యర్థి ఆరెపల్లి ఈలయ్య బి ఆర్ ఎస్ 115 , ఎలవేణి తిరుపతి బిజెపి 26 (7 వ వార్డు). ఊట్ల వర ప్రదీప్ కాంగ్రెస్ 492, ఓట్లు రాగా 99 ఓట్లతో విజయం సాధించారు.,సమీప అభ్యర్థి కచ్చు ప్రసన్న బి ఆర్ ఎస్ 393, ఇనుగాల శ్రీనివాస్ బిజెపి 25 ఓట్లు.(8 వ వార్డు) చింతల రాజు కాంగ్రెస్ 623, ఓట్లు రాగా 520. ఓట్లతో విజయం సాధించారు. రేవెల్లి తిరుపతి బి ఆర్ ఎస్ 103, మానుపాటి ఈదయ్య బీజేపీ 63,తురాయి రూప 50, రేవెల్లి ఎల్లయ్య 1. (9 వ వార్డు) తొర్రికొండ ప్రభాకర్ కాంగ్రెస్ 353 ఓట్లు రాగా ,4 ఓట్లతో విజయం సాధించారు.సమీప అభ్యర్థి సూర శ్యామ్ బి ఆర్ ఎస్ 349,గొట్టం మహేష్ 234,బత్తుల చంద్రశేఖర్ బిజెపి 5. (10వ వార్డు) అంతటి పుష్పలత కాంగ్రెస్ 579, ఓట్లు రాగా 311ఓట్ల తేడాతో విజయం సాధించారు.,సమీప అభ్యర్థి అనుమాల బాపు రావు బి ఆర్ ఎస్ (268) , తుమ్మ రాజ్ కుమార్ బీజేపీ 44. (11 వ వార్డు) కల్వల శంకరమ్మ బి ఆర్ ఎస్ 325, ఓట్లు రాగా 44 ఓట్ల తో విజయం సాధించారు.,సమీప అభ్యర్థి కల్వలా అంజలి కాంగ్రెస్ 281, కల్వలా శోభ బి ఎస్ పీ 11, నిట్టూరి కవిత ఏ ఐ ఎఫ్ బి 188, లంక సుమంగళ బీజేపీ 148.(12 వార్డు) అమిరిశెట్టి శ్రావణి ఏ ఐ ఎఫ్ బి 612, ఓట్లు రాగా 336 ఓట్లతో విజయం సాధించారు, సమీప అభ్యర్థి దున్నపోతుల లలిత కాంగ్రెస్ 276, ఎల్లంకి వరలక్షి ్మ బీజేపీ 21, తాత మానస బి ఆర్ ఎస్ 5,బండారి లత 4.(13 వ వార్డు) సిద్ధ తిరుపతి కాంగ్రెస్ 696, ఓట్లు రాగా 511 ఓట్లతో విజయం సాధించారు.ఆగండ్ల గట్టయ్య బీజేపీ 137,ఉస్తేం రవి బి ఆర్ ఎస్ 185, మేకల కనుకయ్య బి ఎస్ పీ 5.(14 వ వార్డు) వేగోలం పద్మ కాంగ్రెస్ 392, ఓట్లు రాగా 176 ఓట్లతో విజయం, గుర్రాల స్వప్న బి ఆర్ ఎస్ 183,మేకల రాణి బీజేపీ 91, వల్సా స్వరూప ఏ ఐ ఎఫ్ బి 216.(15 వ వార్డు). గాదాసు మంజుల కాంగ్రెస్ 510, ఓట్లు రాగా 164 ఓట్లతో విజయం, చొప్పరి అంజలీ బి ఆర్ ఎస్ 346,గుడ్ల బిందు బీజేపీ 60. పోలయ్యాయి అనంతరం ఎన్నికల అధికారులు గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, రిటర్నింగ్ అధికారులు ఆరెపల్లి రాజయ్య, కే లింగయ్య, డి శ్రీనివాస్, దివాకర్, ఎస్ రత్నాకర్ రెడ్డి, బి అన్నపూర్ణ లతోపాటు ఎన్నికల సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ పోరులో నాలుగు వార్డుల్లో బీఆర్ఎస్ విజయం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 50 వార్డులకు గాను 4 వార్డులో విజయం సాధించారు. 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి రాము తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీకి చెందిన వల్లపు రేణుక పై 150 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.8వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి తోట హరీష్ కాంగ్రెస్ అభ్యర్థి కైరా అజయ్ గౌడ్‌పై 72 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలుపొందారు.10వ వార్డు లో బి. దేవేందర్ నాయక్ గట్టి పోటీని ఎదుర్కొని, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీరామ్ బిక్షపతిపై 293 ఓట్ల భారీ మెజారిటీతో విజయం నమోదు చేశారు.44వ వార్డు ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థిని అవారి పవిత్ర తన సత్తా చాటారు.స్వతంత్ర అభ్యర్థి కంకణాల సరోజపై ఆమె 433 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు.మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటామని విజేతలు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# జగిత్యాల వార్త



## చొప్పదండిలో కాంగ్రెస్ ఘన విజయం

### -కొడిమ్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ సరికొత్త అధ్యాయాన్ని ఆరంభించింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో పార్టీ ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవడంతో కొడిమ్యాల మండల కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ ఆవరణలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మిఠాయిలు పంచిపెట్టి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని నాయకులు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో చొప్పదండి మున్సిపాలిటీ అభివృద్ధి దిశకై కీలక నిర్ణయాలు తీసుకోబడతాయని తెలిపారు. ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ గౌడ్ లు పార్టీ విజయాన్ని ప్రజల విశ్వాసానికి ప్రతీకగా అభివర్ణించారు. మాజీ ఎంపీటీసీ జమాల్పూరి రాజేశ్వరి రాజేందర్, చిలువేరి ప్రసాద్, ముమ్మాడి స్వామి, జలంధర్, చింటూ పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

## అంతర్గాం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వైభవంగా అన్నప్రాసన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రా మం లోని అంగ న్వాడీ కేంద్రంలో ఆరు నెలలు నిండిన చిన్నారులకు శుక్ర వారం ఘనంగా అన్నప్రాసన కార్య క్రమం నిర్వ హిం చారు. జగిత్యాల ప్రాజెక్ట్ సీడీపీఓ మమత ఆదేశాను సారం, జగిత్యాల రూరల్ సూప ర్వైజర్ లావణ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నోముల రమ్య శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ బాలు,వార్డ్ మెంబర్ శేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆరు నెలలు నిండి ఏడవ నెలలోకి అడుగుపెట్టిన చిన్నారులకు ప్రజా ప్రతినిధులు అధికారులు తొలిసారిగా ఘనాహారాన్ని తినిపించారు. అనంతరం బాలింతలకు గర్భిణీలకు బాలామృతం,కోడిగుడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమ్య శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు,బాలింతలు చిన్నారుల ఆరోగ్యం కోసం అనేక పౌష్టికాహార పథకాలను అమలు చేస్తోందని, గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చిన్నారుల ఎదుగుదలలో సరైన పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, శ్రీలత,ఉపాధ్యాయ బృందం,అంగన్‌వాడీ కార్యకర్తలు,తల్లులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎగువ ప్రాంత రైతులకు నీరు అందించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

పెద్దలింగాపూర్ ఎగువ నున్న ప్రాంత రైతులకు నీరందించి ఆదుకోవాలని సర్పంచ్ గన్నారం వసంత నర్సయ్య పేర్కొన్నారు.రంగనాయక సాగర్ ఎల్ ఎం 6 కాల్వ ద్వారా పెద్ద లింగాపూర్ బతుకమ్మ చెరువు నిండి మత్తడి పడుతున్న సందర్భంగా మైసమ్మ గుడి వద్ద శుక్రవారం నీటిలో ఆమె పూజ చేసి టెంకాయ కొట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద లింగాపూర్ గ్రామంలోని మెట్ట ప్రాంతంపై ఉన్న 50 శాతం భూములు ఫిబ్రవరి మాసం నుండే నీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయన్నారు.రంగనాయక సాగర్ లిలీ6 ఫీడర్ ఛానల్ పూర్తి నిర్మాణం జరిగితే పెద్ద లింగాపూర్ రామోజీపేట చిక్కుడువానిపల్లి వెల్జిపూర్ తో పాటు తంగళ్ళపల్లి మండలంలో కూడా చాలా గ్రామాల భూములు సాగులోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ ఎల్లవేని రమేష్,వార్డు సభ్యులు లింగంపల్లి



అనిల్ కుమార్,మాతి రెడ్డి రవీందర్ రెడ్డి,సుద్దాల రామయ్య,ఎద్దు నాగరాజు,మాతిరెడ్డి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ పై బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**





**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల ప్రజలందరూ బిఆర్ఎస్ ని భారీ మెజార్టీతో ఆశీర్వదించినందుకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కృతజ్ఞతలు తెలిపారు . సిరిసిల్ల మున్సిపల్ పై గులాబీ జెండా మూడోసారి ఎగరవేసి విజయ దుందుభి మోగించింది అన్నారు . శుక్రవారం తెలంగాణ భవన్లో నిర్వహించిన సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన, భయభ్రాంతులకు గురిచేసిన ప్రజలందరూ బిఆర్ఎస్ కు పట్టం కట్టారన్నారు . సిరిసిల్ల నియోజకవర్గం గడ్డ బిఆర్ఎస్ కు అడ్డా అని అన్నారు. 39 వార్డుల గాను 27 వార్డులను కైవాసం చేసుకోవడం జరిగిందన్నారు. నాలుగువార్డులలో స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం బాధాకరం అన్నారు. పోలైన ఓట్ల శాతంలో 52!! బిఆర్ఎస్ విజయాన్ని కైవసం చేసుకుందన్నారు . ఓటర్లందరూ బిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. అనంతరం టపాసులు పేల్చి బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు.ఈ సమావేశంలో మాజీ నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, తుల ఉమా, చిక్కాల రామారావు, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, చీటి నర్సింగారావు, బొల్లి రామ్మోహన్, లక్ష్మీ ్మనారాయణ, నాయకులు నూతన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలములో రెచ్చిపోతున్న దొంగలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోఆయా గ్రామాల్లో దొంగలు రెచ్చిపోతున్నారు.గత కొద్ది రోజుల క్రితం ఇల్లంతకుంట, వెల్జిపూర్,రహీంఖాన్ పేట,ముస్కానిపేట గ్రామాలలోదొంగలు దేవాలయాల్లో, వ్యవసాయ బావుల వద్ద,ఇండ్లల్లో అందినకాడికి దోచుకుంటున్నారు.గత మూడు రోజుల క్రితం వల్లంపట్ల గ్రామంలోని తడ్కమడ్ల రాఘవరెడ్డి వ్యవసాయ భావి వద్ద విద్యుత్ వైరు దొంగిలించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.రాఘవరెడ్డికి సంబందించిన వ్యవసాయ భూమిని గత కొద్ది రోజుల నుండి సంధి అంజన్ రెడ్డి అనే రైతు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు.సాగు చేస్తున్న తరుణములో దాదాపు15 వేల రూపాయలు విలువ చేసే వైరును రాత్రికి రాత్రి మూడు రోజుల క్రితం దుండగులు దొంగిలి ంచుకు పోయినట్లు రైతు వాపోయా డు.స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు రైతు అంజన్ రెడ్డి తెలిపారు.



## స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త,**

శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. కొండపై గల రథశాలకు ఎదురుగా ప్రత్యేకంగా యాగశాలను ఏర్పాటు చేస్తున్నారు. యాగశాలలో స్వామివారి ఉత్సవ మూర్తులకు అధిష్టానం చేయడానికి ప్రత్యేక పీఠంతో పాటు హోమ గుండాన్ని సిద్ధం చేశారు.ఈ పనులు త్వరలో పూర్తవుతాయని ఆలయ అధికారులు, అర్చకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సుమారు 60 మంది రుత్వికులను ఆహ్వానించినట్లు వెల్లడించారు. విద్యుత్ దీపాల ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.స్వామివారి అలంకార వాహన సేవల కోసం అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే సిద్ధం చేసినట్లు అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన సుమారు రెండు వేల ఆహ్వాన పత్రికలు, అదనంగా 1500 పత్రికలు ముద్రించినట్లు అధికారులు చెప్పారు. మరో రెండు రోజుల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి బ్రహ్మోత్సవాలను గతంలోకన్నా మరింత ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.బ్రహ్మోత్సవాల ప్రధాన కార్యక్రమాలుగా ఈనెల 24న స్వామివారి ఎదుర్కోలు, 25న కళ్యాణ మహోత్సవం, 26న దివ్య విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మూడు రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు దేవస్థానం అధికారులు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ

**త్రిపురారం,ఫిబ్రవరి 13. ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నందికొండ, హాలియా మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయ బావుటా ఎగరవేయడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి బాణాసంచ పేల్చారు. అనంతరం మాట్లాడిన పలువురు వక్తలు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలలో లబ్ధి పొందిన లబ్ధిదారులే ప్రచారకర్తలుగా పనిచేసే ఈ విజయాన్ని అందించారన్నారు. సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డికి కానుకగా విజయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, నాయకులు మార్తి భారత్ రెడ్డి, అనంతరెడ్డి, ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్, సాంబయ్య, అంజిరెడ్డి, గోపు శ్యాంసుందర్ రెడ్డి, పి.బి రవి, వేణు,చంటి, ఎస్.కె హుస్సేన్, రవి తదితరులున్నారు.

# సిరిసిల్ల వార్త



## తాళ్లల్లపల్లెలో గ్రామ సభ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని నూతన గ్రామపంచాయతీ తాళ్ళల్లపల్లె అభివృద్ధిపై సర్పంచ్ మీసాల కనకరాజు అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలోప్రజలు భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ గొర్ల కమలాకర్,కార్యదర్శి ప్రవీణ్,వార్డు సభ్యులు కొలుపుల సందీప్,గొర్ల శ్రీకాంత్,నూనె శ్రీనివాస్ యాదవ్, అంగన్వాడీ టీచర్ ఇరుమల్ల స్వప్న గ్రామస్తులు నూనె శ్రీనివాస్ యాదవ్, గుర్రాల రాజయ్య, మూడపెల్లి చందు, ఇరుమల్ల నర్సయ్య, కామల్ల ఎల్లేష్,లక్షి ్మ రాజాం,కనకయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక 31వ వార్డులో ఉద్రిక్తత: విజయోత్సవ ర్యాలీలో ఉద్రిక్తత



**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 31వ వార్డు ఎన్నికల ఫలితాల అనంతరం స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పాసికంటి రమ్య విజయం సాధించారు. ఫలితాల అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు వార్డులో ఆనందోత్సాహాల మధ్య విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.అయితే, ఈ ర్యాలీ జరుగుతుండగా కాంగ్రెస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి దిగారు దీంతో అక్కడ కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

## 5వ 6వ వార్డులో సంబరాలు

**తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీలోని 11న జరిగిన ఎన్నికల శుక్రవారం ఫలితాలలో ఐదవ ఆరవ కౌన్సిలర్ గా కేసిడి సరళ వెంకట్ రెడ్డి ఆరవ వార్డు కౌన్సిలర్ గా తిరుమని యాదగిరి కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు గెలుపొందిన సందర్భంగా వారి వార్డులలో సంబరాలు చేసుకున్నారు గెలుపొందిన సంతోషంతో అభ్యర్థులతో ఊరేగింపుగా వెళ్లి జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో వెళ్లారు. రంగులు చాలుతూ సీట్లు పంపిణీ చేసుకున్నారు.

## ఎన్నికల అధికారుల నుండి నియామక పత్రం అందుకుంటున్న కౌన్సిలర్

**తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత ఎన్నికల రిటర్నింగ్ అధికారితో గెలుపొందిన నియామక పత్రాన్ని అందుకుంటున్న ఏడో వాడు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్

# కోరుట్లలో తేలిన అభ్యర్థుల భవితవ్యం

**కాంగ్రెస్ 18 బిఆర్ఎస్ 8, బిజెపి 6, ఇండిపెండెంట్ 1 అభ్యర్థుల విజయం**

**స్పష్టమైన మెజార్టీతో చైర్మన్ గిరిని దక్కించుకోనున్న కాంగ్రెస్**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

ఎన్నికల కమిషన్ ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు నిర్వహించగా శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఫలితాలను వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో భాగంగా 33 అభ్యర్థుల భవితవ్యం తేలింది. కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులు ఉండగా కాంగ్రెస్ 18, బిఆర్ఎస్ 8, బిజెపి 6, స్వతంత్ర అభ్యర్థి ఒకరు విజయం సాధించారు. ఈ ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ గిరిని దక్కించుకోవడానికి 17 మంది అభ్యర్థులు కావాల్సి ఉండగా 18 మంది కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడంతో కోరుట్లలో చైర్మన్ గిరి కాంగ్రెస్ దక్కించుకోనుంది.

**గెలిచిన అభ్యర్థులు వీరే.......**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 1వ వార్డులో జాల మాధవి వినోద్, 2వ వార్డులో హుమేరా కౌసర్ వాసిద్, 3వ వార్డులో మోర్తాడ్ లక్ష్మీనారాయణ, 4 వ వార్డులో తెడ్డు శ్రీజ, 5వ వార్డులో సోరుపాక రమాదేవి రమేష్, 6వ వార్డులో మేడిపల్లి శిరీష, 7వ వార్డులో గుగ్లావత్ శ్రీకాంత్, 8వ వార్డులో తోట గంగాధర్, 9 వ వార్డులో వార్డులో ఎడ్ల జలజ రమేష్, 10వ వార్డులో దాసరి సునీత, 11 వార్డులో కస్తూరి లక్ష్మీనారాయణ, 12 వ వార్డులో గడ్డమీది పవన్, 13వ వార్డులో తిరుమల వసంత గంగాధర్, 14 వ వార్డులో రెంజర్ల కళ్యాణి, 15వ వార్డులో ఎండి. అబ్దుల్ హాఫిజ్, 16వ వార్డులో పొట్ట సురేందర్, 17వ వార్డులో సోగ్రాభి, 18వ వార్డులో అబ్దుల్ రహీం, 19వ వార్డులో మహమ్మద్ మోసిన్, 20వ వార్డులో చిట్యాల లక్ష్మీ మ్రనారాయణ, 21వ వార్డులో షనాజ్ సుల్తానా, 22వ వార్డు టేకుల శిరీష నరేష్, 23వ వార్డు పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, 24 వ వార్డు శీలం జయలక్ష్మి మ్రవేణు, 25 వ వార్డు కలాల రాధా సాయిచంద్, 26వ వార్డు అన్నం లావణ్య అనిల్, 27వ వార్డు తిరుమల వాసు, 28వ వార్డు కొక్కెర వెంకటేష్, 29వ వార్డు యాటం పద్మ, 30 వార్డు ఎండి షాహిద్, 31 వ





వార్డు ఎలుగూరి కిరణ్, 32 వ వార్డు వాసిం, 33 వార్డు రుద్ర సుజాత శ్రీనివాస్ లు గెలుపొందారు.

# చొప్పదండి పురపాలక సంఘంపై కాంగ్రెస్ జెండా

- **ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యూహం**
- **మెజారిటీ 10 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్**
- **మూడు స్థానాలకే పరిమితమైన బిజెపి**
- **ఒకే స్థానం దక్కించుకున్న బిఆర్ఎస్**
- **బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు**

**చొప్పదండి, ప్రభాతవార్త:**





చొప్పదండి పురపాలక సంఘంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వ్యూహరచన నూటికి నూరు శాతం ఫలించింది, ఏ పార్టీ పొత్తు లేకుండా కాంగ్రెస్ పార్టీ సొంతగా పురపాలక సంఘాన్ని కైవసం చేసుకునే మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంది, చొప్పదండి పట్టణంలో 14 వార్డులు ఉండగా 10 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు, కాగా, బిజెపి అభ్యర్థులు మూడు స్థానాలలో, బిఆర్ఎస్ పార్టీ ఒకే ఒక్క అభ్యర్థి స్థానాన్ని దక్కించుకున్నారు, ఇదిలా ఉండడగా , బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కొందరు తమ వార్డులలో డిపాజిట్ కూడా దక్కలేని పరిస్థితి నెలకొంది, విజయం సాధించిన వారిలో చొప్పదండి ఒకటవ వార్డులో పోటీచేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్లూరి సరిత శ్రీనివాస్ 409 ఓట్లు తో గెలుపొందారు, రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొట్టే సునీత అశోకు 367 ఓట్లు, మూడవ వార్డులో బిజెపి పార్టీకి చెందిన చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ 483 ఓట్లు, నాలుగవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన కనమల్ల రాజశేఖర్ 374 ఓట్లు, ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్లూరి అనూష 542 ఓట్లు ,ఆరవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓలుగొత్తుల సురేష్ 471 ఓట్లు, ఏడవ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కొత్త సుమలత గంగారెడ్డి 558 ఓట్లు, 8వ వార్డులో బిజెపి పార్టీకి చెందిన రాజన్న రాజు 350 ఓట్లు, తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం రాజేందర్రెడ్డి 281 ఓట్లు, పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం సుజిత్ రెడ్డి 454 ఓట్లు, 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పిట్టల వెంకటేష్ 576 ఓట్లు, 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ 399 ఓట్లు, 13వ వార్డులో బిజెపి అభ్యర్థి జిట్టా మంద కుమార్ 309 ఓట్లు, 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ 587 ఓట్లతో విజయం సాధించారు, ఇదిలా ఉండగా, గెలుపొందిన అభ్యర్థులు ఈనెల 16న పాలకవర్గాన్ని ఎన్నుకొనున్నారు

## కాంగ్రెస్‌లో ముగ్గురు విజేతల చేరికలు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్థి నరాల శేఖర్, ఇండిపెండెంట్ అభ్యర్థులు కుమ్మరి శిరీష, ఆలె శ్రీనివాస్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం వీరు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం రోజు రోజుకు



పెరుగుతోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు ప్రజల మార్పు ఆకాంక్షకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# వేములవాడ మున్సిపల్ కాంగ్రెస్ కైవసం..

**-28 స్థానాలకు 13 స్థానాల్లో గెలుపు..**

**-బిఆర్ ఎస్ 5, బిజెపి 8, ఇండిపెండెంట్ 2**

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సి పల్‌కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 13 సీట్లను గెలుచుకుని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగిరింది. రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికల్లో ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా రంగలోకి దిగారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారం చేశారు. పట్టణంలోని ప్రతి గడపకు తిరిగి ఓట్లను అభ్యర్థించారు. పకడ్బందీ వ్యూహంతో అభ్యర్థులను ఖరారు చేసి గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తు ప్రత్యర్థులను డైలమాలో పడేశారు. గెలిచినప్పటి నుండి చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేశారు. వేములవాడ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగిరితేనే అభివృద్ధి సాధ్యం అని చాటి చెప్పారు. 28 వార్డ్‌ల్లో ప్రతి గడప గడపకు తిరిగారు. 13 సీట్లను సొంతంగా గెలుచుకుని ఇద్దరు ఇండిపెండెంట్‌లు, ఒక బిఆర్ ఎస్ కౌన్సిలర్‌లను కలుపుకుని స్వంతంగా జెండా ఎగుర వేయనున్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత గెలుపు గుర్రాలను క్యాంప్‌కు తరలించారు. క్యాంప్ నుండే ఇక్కడి అభ్యర్థులకు గాలం వేసి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో వారి బలం 16 కు చేరగా మ్యాజిక్ ఫిగర్ దాటి పోయారు. బిజెపి 8 గెలిచినా కీ రోల్ తింపే పరిస్థితులు లేవు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి త్రిముఖ పోటీ ఉంటుందన్న ఊహాగానాలకు తెరపడింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌లు క్యాంప్‌లోనే ఉన్నారు. 16న చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎన్నిక కాబట్టి అదేరోజు పట్టణానికి చేరుకొని ఎన్నికలో పాల్గొనే అవకాశం ఉంది.

## హ్యాట్రిక్ కొట్టిన హిమబిందు

**వేములవాడ, ప్రభాతవార్త:**



బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ సతీమణి మున్సిపల్ కౌన్సెలర్‌గా 3వ సారి గెలిచి హ్యాట్రిక్ సాధించారు. 28వ వార్డులో బిజెపి నుంచి బరిలో దిగి 500లకు పైగా ఓట్లు సాధించి, ప్రత్యర్థులను చిత్తు చేశారు. మూడవ సారి గెలవడంతో వార్డు ప్రజలు, పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు.

## మంథని మున్సిపాలిటీలో ఒక్క స్థానానికి పరిమితమైన బిఆర్ఎస్

**మంథని ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ మంథని లో కేవలం ఒక్క స్థానానికి మాత్రమే పరిమితమైంది. మంథని మున్సిపాలిటీ కి జరిగిన తొలి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ 11 స్థానాలను కైవసం చేసుకుని మున్సిపాలిటీ పైన జెండా ఎగుర వేయగా నేడు కేవలం ఒక స్థానానికి బిఆర్ఎస్ పార్టీ పరిమితమైపోయింది. 13 కౌన్సిలర్ అభ్యర్థులు పోటీ చేయగా కేవలం 3 వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి రాజు గౌడ్ విజయం సాధించారు. మంథని పట్టణంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కేవలం ఒక స్థానానికి పరిమితం కావడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు నిరాశలో ఉన్నారు.

## సహేందర్ రెడ్డి విజయంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**మంథని ప్రభాతవార్త ;**



మున్సిపల్ ఓట్ల లెక్కింపు అనం తరం ఐదవ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి విజ యం సాధించిన అనంతరం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఐదవ వార్డు పరిధిలోని గంగాపురి, కూచ్ రాజ్ పల్లి, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. తమ అభ్యర్థి విజయం సాధించడంతో వారు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేశారు. అనంతరం సహేందర్ రెడ్డి గెలుపు లో కీలకపాత్ర పోషించిన ఆయన సోదరుడు జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డిని సైతం వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హుజురాబాద్.. మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం..



## క్యాంపు రాజకీయాలలో.. ఉత్కంఠ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో గత 20 రోజులుగా అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బిజెపి, ఫార్మర్డ్ బ్లాక్ స్వంత్రత్య అభ్యర్థులు మున్సిపాలిటీలో హోరాహోరిగా పోరాడినప్పటికి హుజురాబాద్ మున్సిపాలిటీలలోని ప్రజల మనోభావాలను ఆయా రాజకీయ పార్టీల నేతలు ప్రజల రాజకీయ చైతన్యాన్ని పసిట్టడంలో రెండడుగులు వెనుకబడిపోయారు. దీనితో మున్సిపాలిటీల పరిధిలో జాతీయ, ప్రాంతీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర్య అభ్యర్థులు సైతం ఈ ఎన్నికలలో విజయం సాధించారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపాలిటీల ఎన్నికల ఫలితాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు హుజురాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓట్ల లెక్కింపు నిర్వహించచగా, హుజురాబాద్ మున్సిపాలిటీలో ఉత్కంఠ బరితంగా సాగిన లెక్కింపులో ఒకటోవ వార్డు అభ్యర్థిగా మ్యాకల స్వరూప (కాంగ్రెస్), రెండోవ వార్డులో సమీర గఫర్ (బిఆర్ఎస్), మూడోవ వార్డులో గందె శ్రీనివాస్ (బిఆర్ఎస్), నాల్గోవ వార్డులో ప్రతాప తారా (బిఆర్ఎస్), ఐదోవ వార్డులో సొల్లు సునీత (కాంగ్రెస్), ఆరోవ వార్డులో బండ సిందూజ (బిఆర్ఎస్), ఏడోవ వార్డులో బండ నరేష్ (బిఆర్ఎస్), ఎనిమిదోవ వార్డు గూడురు అంజలి (కాంగ్రెస్), తోమ్మిదోవ వార్డులో ఇల్లందుల సమ్మయ్య (కాంగ్రెస్), పదోవ వార్డులో కొలుగూరి సుమలత (బిజెపి), 11వ వార్డులో జున్నుతు భాస్కర్ (కాంగ్రెస్), 12వ వార్డులో వర్దినేని రవీందర్ రావు (బిఆర్ఎస్), 13వ వార్డులో సందమల్ల పుణ్య (కాంగ్రెస్), 14వ వార్డులో వజెపల్లి వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), 15వ వార్డులో బానోతు వెంకట్ (కాంగ్రెస్), 16వ వార్డులో బండ వెన్నెల (కాంగ్రెస్), 17వ వార్డులో మహ్మద్ ఖలీద్ (కాంగ్రెస్), 18వ వార్డులో ప్రతాప మంజుల (బిఆర్ఎస్), 19వ వార్డులో గోస్కుంల రాజ్‌కుమార్ (స్వతంత్ర్య అభ్యర్థి), 20వ వార్డులో దామెర అనుష (బిజెపి), 21వ వార్డులో పంజాల మనోజ్ (బిజెపి), 22వ వార్డులో వడ్లూరి శ్రీలేఖ (కాంగ్రెస్),23వ వారుడ్లో ఖాలీదాస్ లక్ష్మి దుర్గ (బిజెపి), 24వ వార్డులో నాంపెల్లి శ్రీనివాస్ (కాంగ్రెస్), 25వ వార్డులో కొండ ప్రశాంతి (బిజెపి), 26వ వార్డులో కేసిరెడినడ లావణ్య (బిఆర్ఎస్), 27వ వార్డులో కొమలకార్ భారతి (కాంగ్రెస్), 28వ వార్డులో తాళ్లపెల్లి రమేష్ (కాంగ్రెస్), 29వ వార్డులో బోరగాల మొగిలి (కాంగ్రెస్), 30వ వార్డులో రొంటాల సుహసిని (కాంగ్రెస్)లు గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. గెలుపొందిన అభ్యర్థులకు గెలుపు దృవీకరణ పత్రాలు అందజేసారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాక్డే, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాదవి, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ జితేందర్ రెడ్డి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ సయ్యద్ మసూబ్ అహ్మద్, సిఐలు కర్ణాకర్, పులి వెంకట్, పలువురు సబ్ ఇన్స్‌పెక్టర్లు గట్టి భద్రత ఏర్పాట్లు నిర్వహించారు.



# కరీంనగర్ వార్త

## ఆల్లుగనూర్ లో బి ఆర్ ఎస్ విజయం....

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్లుగనూర్ ఎనిమిదవ డివిజన్ కార్పొ రేటర్ గా కాల్వ మల్లేశం బి ఆర్ ఎస్ 1095 ఓట్ల మెజారిటీ తో విజ యం సాదించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆల్లుగనూర్ చౌరస్తా లో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## స్కానింగ్ సెంటర్ లపై చర్యలు జిల్లా వైద్యాధికారి

కరీంనగర్ హెల్త్,ప్రభాతావార్త:

నిబంధనలు పాటించకుండా నడిపిస్తున్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలు,ఫీటల్ మెడిసిన్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్ లను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు రోజువారి నిర్వహణ రిజిస్టర్ లు, పేషెంట్ అనుమతి పత్రాలు, కేస్ రికార్డ్స్, సంబంధిత డాక్యుమెంట్స్, ఫామ్‌ఎఫ్, ఇతరత్రా పత్రాలు ఎప్పటికప్పుడు ఫైల్ చేస్తూ, తనిఖీ సమయంలో అధికారులకు చూపించాలన్నారు. గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ (లింగ ఎంపిక నిషేధ చట్టం) చట్టము 1994 సంబంధించిన నిబంధనలు, 1996 సంబంధించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్, క్వాలిఫైడ్ స్పెషలిస్ట్ ల ఒరిజినల్ సర్టిఫికెట్స్, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ను వెరిఫై చేశారు. తనిఖీల ప్రక్రియను



నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. తనిఖీ బృందంలో పిఓడిటిటి డా.ఉమశ్రీ, మెటర్నటీ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సన జవేరియా, సిబ్బంది సయ్యద్ సాబీర్, రమేష్, పాల్గొన్నారు.

# రసవత్తరంగా మారిన జమ్మికుంట మున్సిపాలిటీ

**చైర్మన్ ఎన్నిక.. జమ్మికుంట మున్సిపాలిటీలోహాంగ్...?**

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కాంగ్రెస్ క్యాంపు శిబిరంలో..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ;;

జమ్మికుంట మున్సిపాలిటీలో ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు కార్యక్రమం మధ్యాహ్నాం 2గంటల వరకు కొనసాగింది. జమ్మికుంటలో ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల ఆవరణలో ఓట్ల లెక్కింపు అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం 1గంట వరకు లెక్కింపు పూర్తి చేసారు. ఎన్నికల అధికార యంత్రాంగం మొదటగా వార్డుల వారిగా, పార్టీల వారిగా బ్యాలెట్ పత్రాలను కట్టలు కట్టి అనంతరం ఏకకాలంలో లెక్కింపు ప్రారంభించారు. ఎన్నికల సిబ్బంది వార్డుల వారిగా బ్యాలెట్ పత్రాలను రాజకీయ పార్టీల వారిగా కట్టలు కట్టి ఏకకాలంలో 30వార్డులకు సంబంధించిన బ్యాలెట్ పత్రాల లెక్కింపు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య కౌంటింగ్ ప్రారంభించారు. బ్యాలెట్ పత్రాల లెక్కింపు అనంతరం రిటర్నింగ్ అధికారులు విజయం సాధించిన అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. జమ్మికుంట మున్సిపాలిటీలోని 1వ వార్డు అభ్యర్థిగా పొలు దివ్య (బిఆర్ఎస్), 2వ వార్డు అభ్యర్థిగా పోల్నేని శిల్ప (బిఆర్ఎస్), మూడోవ వార్డు అభ్యర్థిగా కొలకాని రాజకుమారి (బిజెపి), 4వ వార్డు అభ్యర్థిగా పోల్నేనని అజయ్‌రావు (బిఆర్ఎస్), 5వ వార్డు అభ్యర్థిగా యాట్ల సునీత (కాంగ్రెస్), ఆరోవ వార్డు అభ్యర్థిగా శ్రీపతి స్వర్ణలత (కాంగ్రెస్), ఎడోవ వార్డు అభ్యర్థిగా యండి ఫిరోజ్ (స్వతంత్ర్య), 8వ వార్డు అభ్యర్థిగా కొలుగూరి సురేష్ (బిఆర్ఎస్), 9వ వార్డు అభ్యర్థిగా పొనగంటి రామూర్తి (బిఆర్ఎస్), 10వ వార్డు అభ్యర్థిగా తూర్పాటి చందన(బిజెపి), 11వ వార్డు అభ్యర్థిగా పొనగంటి విష్ణువర్దన్ (కాంగ్రెస్), 12వ వార్డు అభ్యర్థిగా చుంచు రమాదేవి (బిఆర్ఎస్), 13వ వార్డు అభ్యర్థిగా ఎగిత సుజాత (కాంగ్రెస్), 14వ వార్డు అభ్యర్థిగా మైస శిరీష (బిఆర్ఎస్), 15వ వార్డు అభ్యర్థిగా పాతకాల మౌనిక (కాంగ్రెస్), 16వ వార్డు అభ్యర్థిగా డాక్టర్ కొలుగూరి సురంజన్ (బిఆర్ఎస్), 17వ వార్డు అభ్యర్థిగా బత్తుల లక్ష్మయ్య (ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), 18వ వార్డు అభ్యర్థిగా కూతాడి తిరుపతి (కాంగ్రెస్), 19వ వార్డు అభ్యర్థిగా ముంతాజ్ అలి మహ్మద్ (బిఆర్ఎస్), 20వ వార్డు అభ్యర్థిగా గుర్రం కావ్య (బిజెపి), 21వ వార్డు అభ్యర్థిగా చింతల శ్రీనివాస్ (బిఆర్ఎస్), 22వ వార్డు అభ్యర్థిగా మంద రాధ (బిఆర్ఎస్), 23వ వార్డు అభ్యర్థిగా మొలుగు ప్రశాంత్ కుమార్ (స్వతంత్ర్య), 24వ వార్డు అభ్యర్థిగా మొలుగు ప్రణీత (స్వతంత్ర్య), 25వ వార్డు అభ్యర్థిగా బచ్చు మాధవి (బిఆర్ఎస్), 26వ వార్డు అభ్యర్థిగా దిడ్డి కోమల (కాంగ్రెస్), 27వ వార్డు అభ్యర్థిగా శీలం శ్రీనివాస్ (బిజెపి), 28వ వార్డు అభ్యర్థిగా ఒగ్గు రమేష్ (కాంగ్రెస్), 29వ వార్డు అభ్యర్థిగా మాచర్ల రాజు (కాంగ్రెస్), 30వ వార్డు అభ్యర్థిగా చందా రాజు (కాంగ్రెస్) అభ్యర్థులు ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్ని అధికారులు వెల్లడించారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల సంఘం నుండి గెలుపు దృవీకరణ పత్రాలను అందజేసారు. ఈ లెక్కింపు కార్యక్ర మంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాక్డే, ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాదవి, ఆర్డీవో రమేష్‌బాబు, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ జితేందర్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, సిఐలు రామకృష్ణగౌడ్, లక్ష్మినార యణ, పలువురు సబ్ ఇన్స్‌పెక్టర్లు గట్టి భద్రత ఏర్పాట్లు నిర్వహించారు.

**క్యాంపు తరలించే యత్నంలో.. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ.. పోలీసుల జోక్యంతో**

జమ్మికుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం కళాశాల మైదానం ఆరుబయట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను తమ శిబిరానికి తీసుకెళ్లి ప్రయత్నంలో అక్కడికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మధ్య కొద్దిసేపు తోపులాట, మరికొద్దిసేపు తీవ్ర ఘర్షణ మొదలవడంతో హుజురాబాద్ ఎసిపి వి మాధవి ఆధ్వర్యంలో సిఐలు రామకృష్ణ గౌడ్, లక్ష్మినారయణలు పోలీసు సిబ్బంది జోక్యం చేసుకున్నారు. ఒక పార్టీ నేతలపై మరో పార్టీ నేతలు ఒకరిపై ఒకరు బూతులు తిడుతూ ఘర్షణకు వాగ్వాదానికి దిగి, ఒకరినొకరు నెట్టివేసుకున్నారు. ఇండింపెండెట్‌గా గెలుపొందిన అభ్యర్థులను తీసుకెళ్తున్నారాన్న సమాచారంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎదురు తీరగడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అప్పటికి పోలీసులు అప్రమత్తమై ఇరు వర్గాలను అక్కడి నుండి వెళ్లకొట్టడంతో గంటసేపు అక్కడ



ఇరువర్గాల మధ్య ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. బిఆర్ఎస్ పార్టీకి ఇక్కడ 12స్థానాలు రాగా, ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి 10స్థానాలు వచ్చాయి.

# స్ట్రాంగ్ రూంకు తాళం వేసితిరి.. తాళం చెవి పోగొట్టితిమి..

**ఒక కేంద్రం బ్యాలెట్ బాక్స్‌లు మరో కేంద్రానికి తరలింపు..**

**దీనితో అడుగడుగున అధికారుల నిర్లక్ష్యం..**

**ఇది హుజురాబాద్ మున్సిపాలిటీ పోలింగ్ తీరు..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో అధికారుల తీరులో మొదటి నుండి అడుగడుగున నిర్లక్ష్యం. అయినప్పటికి వీరిపై అధికారుల చర్యలు లేవు. ఈ నెల 11న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో హుజురాబాద్ పట్టణంలోని 2వ వార్డుకు చెందిన బూత్‌లో ఒక జాతీయ పార్టీకి ఓటు వేసిన బ్యాలెట్ పత్రం సామాజిక మాధ్యమాలలో దేశాన్ని చుట్టివచ్చిన ఇంత వరకు సంబంధిత అధికారులపై ఎన్నికల అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో.. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్ట్రాంగ్‌రూంలో ఉన్న బ్యాలెట్ బాక్స్‌లను లెక్కింపు కోసం బయటకు తీయడానికి రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సిబ్బంది స్ట్రాంగ్‌రూం వద్దకు వెళ్లగా స్ట్రాంగ్ రూం తాళం తీయడానికి తాళం చెవి ఎవరి దగ్గర లేకపోవడంతో ఆ తాళంచెవి ఎక్కడో పడిపోయిందని సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో అప్పటికే అరగంటపాటు ఆలస్యం జరిగినప్పటికి చేసేదేమిలేక ఎన్నికల అధికారులు పోలీసుల సమక్షంలో స్ట్రాంగ్ రూం తాళాలను గడ్డపారలతో పగులగొట్టిన దురదృష్టకర సంఘటన హుజురాబాద్‌లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్లే.. 11వ తేది బుధవారం నాడు జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ పెట్టెలను స్ట్రాంగ్‌రూంలో అధికారులు బుధవారం రాత్రి భద్రపర్చి తాళాలు వేసి వెళ్లారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ఉండడంతో హుజురాబాద్ సంబంధిత ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులు స్ట్రాంగ్‌రూం వద్దకు చేరుకోవడంతో తాళం చెవిలు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఎక్కడో పోగొట్టారని తాళంచెవి కనిపించకపోవడంతో కౌంటింగ్ కేంద్రం వద్ద గంటలసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల అధికారుల నిబంధనల మేరకు కౌంటింగ్ ప్రారంభించడానికి అధికారులు స్ట్రాంగ్‌రూం తెరవాల్సి ఉంటుంది. గదికి వేసిన తాళం తీసేందుకు సిద్దమైన అధికారులకు ఒక్కసారిగా తాళంచెవి కనిపించడంలేదని తెలుపడంతో వారు షాక్‌కు గురైయ్యారు. అప్రమత్తమైన అధికార యంత్రాంగం తాళంచెవికోసం ఎంత వెతికినప్పటికి అది కనిపించకపోవడం సమయం మించిపోతుండంతో లెక్కింపు కోసం వచ్చిన వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల నుండి ఒత్తిడి పెరగడం వారు ఆసహనం వ్యక్తం చేయడంతో అధికారులు కీలకనిర్ణయం తీసుకుని చివరకు పోలీసు అధికారుల సమక్షంలో స్ట్రాంగ్‌రూం తాళాలను గడ్డపారలతో పగులగొట్టి బాక్స్‌లను కౌంటింగ్ హాల్‌కు తరలించారు. ఇది మన అధికారుల పనితీరు అని హుజురాబాద్ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ తదుపరి యదావిధిగా కౌంటింగ్ ప్రారంభమైంది.

– **కౌంటింగ్ కేంద్రంలో గందరగోళం.. సిబ్బంది మరో నిర్లక్ష్యం..**

హుజురాబాద్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా శుక్రవారం కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. స్ట్రాంగ్ రూం నుండి ఒక నెంబర్ కౌంటింగ్ హాల్‌కు వెళ్లవల్సిన బ్యాలెట్ బాక్స్‌లను తరలించే తరుణంలో ఎన్నికల సిబ్బంది నిర్వాహకం వల్ల ఒక రూంలోని బాక్సులను మరో రూంకు తరలించడంతో అక్కడ బాక్స్‌లను స్వీకరించే సమయంలో అక్కడున్న అభ్యర్థులు, ఎజెంట్లు అప్రమత్తమయ్యారు. బాక్స్‌ల నెంబర్‌లను పరిశీలించిన అధికారులు ఈ బాక్స్‌లు తమ రూంకు చెందినవి కావని గుర్తించి వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తిరిగి ఈ రూంకు కేటాయించిన బాక్స్‌లను ఆలస్యంగా తరలించడంతో అక్కడ ఉన్న వారంత ఒక్కసారిగా అవాక్కయ్యారు. చిన్న పొరపాటు వల్ల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పెద్ద ఆటంకం తప్పిపోవడంతో అక్కడ ఉన్న వారంత ఊపిరి పీల్చుకున్నారు. హుజురాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అదికారుల నిర్లక్ష్యం ప్రజల కొట్టచ్చినట్లుగా కనిపించినప్పటికి జిల్లా అధికార యంత్రాంగం సిబ్బందిపై ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.





## సర్పంచ్, పాలక వర్గ సభ్యులకు సన్మానం..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మండలం లోని రేణికుంట గ్రామంలో శుక్రవారం మహిళల సంఘ భవనం ఆవరణలో సి.ఏ.ల ఆధ్వర్యంలో సర్పంచ్, నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు. ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్బంగా సర్పంచ్ గారిని ఉప సర్పంచ్ మరియి నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూమన గ్రామ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర చాలా కీలకమనిగ్రామంలోని మహిళా సంఘాల సి.ఏలు మహిళల పొదుపు, రుణాలు, ప్రభుత్వ పథకాలు సరిగా అమలయ్యేలా కృషి చేయాలని సి.ఏ ల విషయంలోఎక్కడైనా లోపాలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, మహిళా స్వశక్తి సంఘాలు వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోని మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఆలోచించి, మహిళా స్వశక్తి సంఘాలను మరింత బలోపేతం కావాలని సంఘాల సి.ఏ.లు మహిళ సంఘ సభ్యులు అందరం కలిసి, సమన్వయంతో పనిచేస్తే మన గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని గ్రామం కోసం కలిసి పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డుసభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్, పోతుగంటి అనిల్, తమ్మనవేని స్వప్న, కుంభం లక్ష్మి ౣ, గోనెల స్వప్న బావండ్ల ప్రవీణ్, కొర్రి వంశీ, కనపర్తి వెంకటవ్వ, బోయిని శంకరయ్య, సి.ఏ లు మేడిశెట్టి శ్రీధర్, ఎలుక లక్ష్మి ౣ, చెక్కబండి శ్రీలత, స్వరూప, మాదవి, స్వప్న మంజుల వజ్రవ్వ, అశ్విని, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్ష..కార్యదర్శులుగా అత్తులూరి కోటాచారి..**

**బాల బత్తుల శివకుమార్.**

*ఏన్కూరు, ఫిబ్రవరి13, ప్రభాత వార్త :*

ఏన్కూరు మండల విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. విశ్వ బ్రాహ్మణ మండల సంఘ అధ్యక్షులుగా అత్తులూరి కోటాచారి..కార్యద ర్శిగా బాలబత్తుల శివకుమార్..ఉపాధ్యక్షులుగా బండపల్లి బ్రహ్మాచారి..రుద్రా క్షల నాగాచార్యులను ఎన్నుకొన్నారు. జూలూరుపాడు.. తల్లాడ మండల విశ్వ బ్రాహ్మణ నాయకులు తిప్పర్తి శివ..రుద్రాక్షల నరసింహచారి అధ్యక్షతన నూ తన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ప్రచార కార్యద ర్శిగా అనంతోజు కృష్ణమా చారి..కోశాధికారులుగా కొనపర్తి కోటాచారి. .మల్లెల నాగేశ్వరరావు..అనంత రాజు కృష్ణమాచారి నియమితులు అయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పదిలం రామకోటయ్య..సత్తనపల్లి నరసింహచారి..తబిటి వెంకటేశ్వర్లు..మడూరు వెంకటేశ్వర్లు..పడకంటి వెంకటన రసయ్య..మదూరి రవీంద్రచారి..తూమాటి పుల్లాచారి..తనికెపాటి మాధవా చారి..కొరివి భాస్కరాచారి..మద్దోజ బ్రహ్మం.. మద్దోజు రామాచారి.. కన్నెకంటి రామకృష్ణ..గౌరవ అధ్యక్షులుగా చిట్టోజు రా మాచారి. .జుజ్జురి కృష్ణమాచారి..శ్రీరామోజు నరసింహాచారి..ఉరిమెళ్ల వెంక టాచారి..మల్లెల కోటాచార్యులను ఎన్నుకున్నారు.

## సొంత ఇంటి కల నెరవేరింది

*కారేపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ద్వారా మా సొంత ఇంటి కల నెరవేరిందని గృహప్రవేశం చేసిన దంపతులు అన్నారు. మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం భాగంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసిన పప్పుల శ్రీను-జ్యోతి దంపతులు, గృహప్రవేశం చేశారు. తమ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది వారి జీవితకాల కోరిక మాత్రమే కాదు, ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తోంది. నిర్మాణ దశలో లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నేరుగా జమ అవుతున్నాయి, అని తెలిపారు.

హుజూరాబాద్ వార్త



## ముదిమాణిక్యం లో యూరియా బస్తా ధర 330

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*




చిగురుమామిడి మండలంలో యూరియా బస్తాధర ఒక్కో గ్రామంలో ఒక్కో విధంగా ప్రైవేటు దుకాణ వ్యాపారస్తులు యథేచ్ఛగా అమ్ముకుం టున్నారని ముదిమాణిక్యం గ్రామ సమీప రైతులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ఆన్లైన్ ద్వారా బుకింగ్ పేరుతో రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంటున్నారు. యూరియా పంపిణీ, ధరలను పర్యవేక్షి ంచాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోలేకపోవడం వలనే ప్రైవేటు వ్యాపారస్తులు తమకు తోచినట్టుగా యూరియా అమ్ముతున్నారని రైతులు అంటున్నారు. ముదిమాణిక్యం గ్రామంలోని ఓ ప్రైవేటు వ్యాపారస్తుడు ఒక్కో యూరియా బస్తా 330 చొప్పున దాదాపు 300 బస్తాలు అమ్మినట్లు రైతులు చెబుతున్నారు. తాను బ్లాక్ లో యూరియా తెప్పించానని కచ్చితంగా ఒక్కో బస్తా ధర 330 చొప్పున ఇవ్వాల్సిందేనని సదరు వ్యాపారస్తుడు రైతుల వద్ద ఫోన్ పే ద్వారా డబ్బులు తీసుకొని యూరియా పంపిణీ చేసినట్లు రైతులు ప్రభాతవార్తకు తెలిపారు. యూరియా బస్తాలను హమాలీలతో కాకుండా తామే స్వయంగా ట్రాక్టర్లో లోడ్ చేసుకున్నామని రైతులు అంటున్నారు. ఇలా వ్యాపారస్తులు తమ ఇష్టారాజ్యాంగ రైతులకు 330 చొప్పున అమ్మి సొమ్ము చేసుకోవడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని ఇతర గ్రామాల్లో ఉన్న ప్రైవేటు షాపులలో 300 కు ఒక బస్తా చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. ఓవైపు ఆన్లైన్లో యూరియా బస్తాలు దొరక్క పోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు 330 రూపాయలు పెట్టవలసి వచ్చిందని ఇట్టి విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా విచారణ చేసి తమ డబ్బులు తమకు ఇప్పించవలసిందిగా రైతులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు తేరుకొని నిబంధనల మేరకు యూరియా బస్తాలు అమ్మాలని, అన్ని గ్రామాల్లో ఒకే రకమైన ధర తో యూరియా అమ్మాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కో యూరియా బస్తా అసలు ధర 267గా నిర్ణయించినట్లుగా తెలిసింది.

## ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్ల దే ప్రధాన పాత్ర

**నూతన దాబా హోటల్ ప్రారంభోత్సవంలో మల్లి బాబు యాదవ్**

*కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

సమాజం లో యాంత్రిక జీవనమైన ఈ రోజుల్లో ప్రజల జీవనశైలి మారడం వలన వారి కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశు వుల సంత ఎదురుగా గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శుక్ర వారం నాడు నూతనంగా డాబా హోటల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, పిఏసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ లు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మా నవ జీవనం నానాటికి రకరకాలుగా దశ లుగా మారిపోతుందని, గతంలో ట్రాక్టర్లు యంత్రాలు లేనప్పుడు గ్రామాలలో పాడి అభివృద్ధి చెందిందని, దీని వల్ల స్వచ్ఛమై న పాలు దొరికేవని, ఉదయం ఇంటిదగ్గర టీ తాగి వెళితే మళ్లీ టీ ధ్యాస లేకుండా ఉండేది..లి రాములు, దేరం గుల తిరపయ్య, రాయల నాగ శంకర్, పాటిబండ్ల ప్రసాదు, బాదావత్ నాగరాజు, బండి ఎల్లయ్య, బత్తుల సంగయ్య, మేకల మహేష్ బాబు, గుగులోతు రవి, అంబటి పూడి వెంకటయ్య, ఉన్నం ప్రభాకర్, చింతల వెంకయ్య, పల్లె వెంకట రాములు, చల్ల మల్లయ్య, నాగండ్ల జగ్గయ్య తదిత రులు పాల్గొన్నారు.

# రామగుండంలో హస్తం హవా

–నగర పాలక సంస్థపై కాంగ్రెస్ సంపూర్ణ పట్టు
–60 డివిజన్లలో మెజారిటీ సీట్లు కైవసం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం నగర పాలక సంస్థకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మొత్తం 60 డివిజన్లకు గాను అభ్యర్థులు విజయం సాధించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు దక్కించుకొని స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలిచింది. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కూడా కొన్ని చోట్ల విజయాలు నమోదు చేశారు.సంఖ్యల వారీగా గెలుపొందిన అభ్యర్థులు1వ డివిజన్ – మడిపెల్లి విజయ (కాంగ్రెస్) – ఏకగ్రీవం2వ డివిజన్ – బాపు వెంకల (కాంగ్రెస్)3వ డివిజన్ – వడ్లూరి రవి (అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్)4వ డివిజన్ – కంకణాల మోనిక (కాంగ్రెస్)5వ డివిజన్ – మటూరి సత్యప్రసాద్ (కాంగ్రెస్)6వ డివిజన్ – శ్యామనీ అవుల (భారత రాష్ట్ర సమితి)7వ డివిజన్ – వేగోలపు రమాదేవి (కాంగ్రెస్)8వ డివిజన్ – పార్లపల్లి పుష్పలత (అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్)9వ డివిజన్ – తల్లపెల్లి యుగంధర్ (కాంగ్రెస్)10వ డివిజన్ – అడ్డాల గట్టయ్య (భారత రాష్ట్ర సమితి)11వ డివిజన్ – రమ్య కారెంగుల (అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్)12వ డివిజన్ – షేక్ బాబూమియా (కాంగ్రెస్)13వ డివిజన్ – చుక్కల లావణ్య (కాంగ్రెస్)14వ డివిజన్ – బడావత్ శంకర్ నాయక్ (కాంగ్రెస్)15వ డివిజన్ – బుర్ర శశికళ (భారత రాష్ట్ర సమితి)16వ డివిజన్ – రామ మండల (భారత రాష్ట్ర సమితి)17వ డివిజన్ – స్వరూప అనుము (కాంగ్రెస్)18వ డివిజన్ – దేవనపల్లి చక్రపాణి (కాంగ్రెస్)19వ డివిజన్ – మారెల్లి సుశీల (కాంగ్రెస్)20వ డివిజన్ – తల్ల చిన్న రాజయ్య (భారత రాష్ట్ర సమితి)21వ డివిజన్ – కండుల స్వరూప (కాంగ్రెస్)22వ డివిజన్ – కన్నూరి భాగ్యలక్ష్మి (కాంగ్రెస్)23వ డివిజన్ – బెంద్రం సునీత (కాంగ్రెస్)24వ డివిజన్ – కొలాని కవిత (కాంగ్రెస్)25వ డివిజన్ – సతీష్ సిరిశెట్టి (కాంగ్రెస్)26వ డివిజన్ – బడావత్ నర్సమ్మ (భారత రాష్ట్ర సమితి)27వ డివిజన్ – అయేషా ఖానం (స్వతంత్ర)28వ డివిజన్ – దరంగుల కుమార్ (భారత రాష్ట్ర సమితి)29వ డివిజన్ – నిమ్మరాజుల రజిని (భారత రాష్ట్ర సమితి)30వ డివిజన్ – ఇస్సంపల్లి అంజయ్య (కాంగ్రెస్)31వ డివిజన్ – షాహేదా (కాంగ్రెస్)32వ డివిజన్ – మమతా థోట (భారతీయ జనతా పార్టీ)33వ డివిజన్ – మెరుగు భూలక్ష్మి ్మ (కాంగ్రెస్)34వ డివిజన్ – స్వప్న ప్రియా (కాంగ్రెస్)35వ డివిజన్ – జంగపల్లి రమాదేవి (కాంగ్రెస్)36వ డివిజన్ – కల్వాల పద్మావతి (కాంగ్రెస్)37వ డివిజన్ – మిర్జా ఫజల్ బేగ్ (కాంగ్రెస్)38వ డివిజన్ – నెలికంటి రాము (కాంగ్రెస్)39వ డివిజన్ – తిప్పరపు మనసా (కాంగ్రెస్)40వ డివిజన్ – కాజంపురం జయప్రద (భారత రాష్ట్ర సమితి)41వ డివిజన్ – మార్కపురి సూర్య (భారత కమ్యూనిస్టు పార్టీ)42వ డివిజన్ – కావ్య పాతపెల్లి (కాంగ్రెస్)43వ డివిజన్ – దొంత శ్రీనివాస్ (కాంగ్రెస్)44వ డివిజన్ – కర్రవుల దాదిరాజు (అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్)45వ డివిజన్ – కౌటం సతీష్ (కాంగ్రెస్)46వ డివిజన్ – మహంకాళి స్వామి (కాంగ్రెస్)47వ డివిజన్ – దాసరి సంబమూర్తి (కాంగ్రెస్)48వ డివిజన్ – రేణుకుంట్ల నిర్మలాదేవి (కాంగ్రెస్)49వ డివిజన్ – సాగి సంతోష్ కుమార్ (కాంగ్రెస్)50వ డివిజన్ – దులికట్ట సతీష్ (కాంగ్రెస్)51వ డివిజన్ – అకరపు రేఖ (భారత రాష్ట్ర సమితి)52వ డివిజన్ – చిదురాల నాగరాజు (అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్)53వ డివిజన్ – గట్ల రమేష్ (కాంగ్రెస్)54వ డివిజన్ – మహ్మద్ ముస్తఫా (కాంగ్రెస్)55వ డివిజన్ – కరాక పద్మజ (భారత రాష్ట్ర సమితి)56వ డివిజన్ – కొమ్ము స్వప్న (కాంగ్రెస్)57వ డివిజన్ – పాతపెల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)58వ డివిజన్ – మేకల సమ్మయ్య (భారత రాష్ట్ర సమితి)59వ డివిజన్ – బాలసాని తిరుపతి (అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్)60వ డివిజన్ – మేకల శారధ (భారత రాష్ట్ర సమితి)....

### పార్టీ వారీగా స్థానాలు

కాంగ్రెస్ పార్టీ – 38 స్థానాలుభారత రాష్ట్ర సమితి – 13 స్థానాలుఅఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ – 6 స్థానాలుభారతీయ జనతా పార్టీ – 1 స్థానంభారత కమ్యూనిస్టు పార్టీ – 1 స్థానంస్వతంత్ర అభ్యర్థి – 1 స్థానంరామగుండం నగర పాలక సంస్థలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధించింది. మహిళలకు గణనీయమైన ప్రాతినిధ్యం లభించడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా నిలిచింది. బీఆర్ఎస్ కొన్ని పట్టణ ప్రాంతాల్లో బలమైన ప్రదర్శన కనబర్చగా, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ కీలక డివిజన్లలో గెలుపొందింది.కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లతో నగర అభివృద్ధి దిశగా ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం

## కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ఓదెల, ప్రభాతవార్త:







తెలంగాణ రాష్ట్రంలో పెద్ద దేవాలయాల్లో ఒకటైన పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవానికి వచ్చిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభముతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తన కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించినారు అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కుటుంబ సమేతంగా తిలకించి

అనంతరం ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో పెద్దపల్లి ప్రాంత ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఆలయ ఈవో బి సదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఆలయ కమిటీ డైరెక్టర్లు మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## వృత్తి శిక్షణ శిక్షకుల ఇంటర్వ్యూలు

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి లక్ష ్యం

– అనిత లలిత్ కుమార్

గోదావరిఖని ,ప్రభాతవార్త;



నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సింగరేణి కొలియరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్జీ–1 ఏరియాలోని సింగరేణి సేవా సమితి కీలక అడుగు వేసింది. వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ అందించే శిక్షకుల ఎంపిక కోసం శుక్రవారం సింగరేణి సేవాభవన్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ–1 సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లిష్, క్లాత్/జూట్/బంజారా బ్యాగ్ తయారీ తదితర కోర్సులకు శిక్షకుల ఎంపిక చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తం 52 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 42 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అభ్యర్థుల విద్యార్హతలు, అనుభవం, గతంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల వివరాలను పరిశీలించి ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలు కూడా అత్యవసరమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత, ముఖ్యంగా మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడానికి ఈ కోర్సులు దోహదపడతాయని తెలిపారు. ఇంటర్వ్యూ ఎంపిక కమిటీ చైర్మన్‌గా ఎస్.ఓటు జీఎం శ్రీ చంద్రశేఖర్ వ్యవహరించగా, ఐఈడీ ఇంజనీర్ రాజన్న, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సేవా కోఆర్డినేటింగ్ అధికారి హనుమంతరావు, సేవా సెక్రటరీ బీనాసింగ్, జాయింట్ సెక్రటరీ రజిత, సెక్రటరీ శిరీష, సభ్యులు కళ్యాణి, కవిత, కోఆర్డినేటర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.సింగరేణి సేవా సమితి చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఆర్జీ–1 ఏరియాలో స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించి, నిరుద్యోగ సమస్య కొంత మేర తగ్గుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## సింగరేణి రామగుండం2 ఏరియాలో డంప్‌మెన్ నియామక పరీక్ష

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి రామగుండం2 ఏరియా పరిధిలోని అర్హత కలిగిన అంతర్గత అభ్యర్థులకు డంప్‌మెన్ (ట్రిప్‌మెన్) ఖాళీల భర్తీ కోసం స్థానిక సెక్టార్3 సింగరేణి సీబీఎసఈ హైస్కూల్‌లో రాత పరీక్ష శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 23 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, వారిలో 21 మంది హాజరయ్యారు. ఆర్జీ2 ఎస్.ఓ.టు జీఎం సంతోష్ కుమార్ పరీక్షా కేంద్రానికి హాజరై అభ్యర్థుల సమక్షంలో ప్రశ్నపత్రాల సీలును తెరిచారు. ఈ కార్యక్రమంలో ఐఈడీ డీజీఎం చంద్రశేఖర్, పర్సనల్ డీవైపీఎం వంశీధర్, స్కూల్ ప్రిన్సిపాల్ సుందర్ రాజు పాల్గొన్నారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ పర్యవేక్షణలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ పి.పి. రాజయ్య, షిఫ్ట్ జమేదార్ తక్కళ్ల రాములు, ఇంటలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలీ పటిష్ట బందోబస్తు నిర్వహించారు

చొప్పదండి వార్త



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి అభినందనీయం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త,



పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి అభినందనీయమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పురపాలక సంఘం బరిలో నిలిచి గెలిచిన పదిమంది అభ్యర్థులను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయన ప్రత్యేకంగా సన్మానించి అభినందించి మాట్లాడారు. అధిష్టానం పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేసే చొప్పదండి పురపాలక సంఘంపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయడం అర్హనీయమని పేర్కొన్నారు పార్టీలో అంకుటితంగా పనిచేసిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా గెలుపొందిన వడ్లూరి సరిత శ్రీనివాస్, కొట్టే సునీత అశోక్, కన మల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఒలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పెరుమండ్ల పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ లను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు అశ్విన్ ఎంపిక

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలం గుడి పేట గ్రామానికి చెందిన కుసుమ అశ్విన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలలో రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయ్యాడు, గుడి పేట గ్రామానికి చెందిన కుసుమ సంధ్య గణేష్ ల కుమారుడు అశ్విన్ కుమార్ మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ఆల్ ఫోర్స్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్నాడు, ఖో ఖో లో మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అత్యంత ప్రతివ కనబరిచి శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో కూడా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు, విద్యార్థి అశ్విన్ కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు,

## దేవతలారా రారండి

**దుబ్బరాజన్న బ్రహ్మోత్సవం**

**స్వస్తి పుణ్యాహవచఅంకురార్పణతో ప్రారంభం**

సారంగాపూర్,ప్రభాతవార్త :



దుబ్బరాజన్న క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు ప్రారంభించారు. స్వస్తి పుణ్యాహవచన అంకురార్పణతో ప్రారంభించడానికి ముందు అర్చకులు మొదటగా గణపతిపూజ, గౌరిపూజ, రక్షపూజ, దేవతల ఆవాహన, పుణ్యావచన అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. జాతరలో ఆపదలు, ఆటంకాలు కలగకుండా అర్చకులు నవ ధాన్యలతో పుట్టమట్టితో పూజ చేశారు. మహా శివరాత్రికి ముస్తాబైన రాజన్న ఆలయం జగిత్యాల జిల్లాలోని శైవక్షేత్రం అయిన పెంబట్ల కోనాపూర్ దుబ్బరాజన్న ఆలయాన్ని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అధికారులు అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. సిసి కెమెరాల నిఘాతో, పోలీస్ బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త పొరండ్ల శంకరయ్య, ఆలయ కార్యనిర్వాహణాధికారి అనూష,రినోవేషన్ కమిటీ సభ్యులు, అర్చకులు చంద్రశేఖరశర్మ, గోవర్ధన శర్మ,సాగర్ శర్మ, ఆలయ అధికారులు రాజనీకాంత్, శివ పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని 5 మున్సిపాలటీలకు సంబంధించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ తీరును జనరల్ అబ్సర్వర్ జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించారు.ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడం వల్ల కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకల్లా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.5 మున్సిపాలిటీల కౌంటింగ్ కోసం 46 టేబుల్స్ 46 కౌంటింగ్ సూపర్వైజర్లు 138 కౌంటింగ్ అసిస్టెంట్లు మరియు 46 మైక్రో అబ్సర్వర్ల ను నియమించి మొత్తంగా 3 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రజలకు, స్పెషల్ ఆఫీసర్లకు, నోడల్ ఆఫీసర్లకు,మున్సిపల్ కమిషనర్లకు, సంబంధిత జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీసు యంత్రాంగానికి , ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి, మీడియాకు మరియు ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**బందోబస్తు విధులను విజయవంతం చేసిన**

**పోలీసులను అభినంధించిన ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం నుంచే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిధించామని తెలిపారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, గుంపులుగా తిరగడం నిషేధించామన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి అంశంలోనూ అప్రమత్తంగా ఉండి,ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో అత్యంత అంకితభావం, వృత్తి నైపుణ్యంతో తమ బందోబస్తు విధులను నిర్వర్తించిన అన్ని యూనిట్ ఆఫీసర్లను, పోలీస్, హోంగార్డ్ సిబ్బందిని ఈసందర్బంగా ఎస్పీ గారు అభినందించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

మల్యాల/ ప్రభాతవార్త



మహా శివరాత్రి పురస్కరించుకొని మల్యాల మండల కేంద్రంలోని శివాలయంలో శుక్రవారం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని ఆంగ రంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ శివపార్వతుల ఉత్సవ మూర్తులను అలంకరించి ప్రత్యేకించి ఏర్పాటు చేసిన వాహనంపై మార్కండేయ ఆలయం నుండి శివాలయం వరకు ప్రధాన వీధుల మీదుగా మంగళ వాయిద్యాలతో ఎదుర్కొని వచ్చి శివాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు, శ్రీ స్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మహోత్సవం వేద మంత్రాల నడుమ అర్చకులు నిర్వహించారు, శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు దూస నాగభూషణం ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఏర్పాట్లను చేశారు,

## మల్యాల 108 అంబులెన్స్ తరలింపు ఆపలేరా?

మల్యాల/ ప్రభాతవార్త మల్యాల,



పెగడపల్లి మండలాలకు అత్యవసర సేవలందించేందుకు మల్యాల లో ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ వాహనాన్ని అధికారులు దొంగలమర్రి కి తరలించేందుకు ఆదేశాలు జారీ చేయడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు , మల్యాల కేంద్రంగా ఉన్న అంబులెన్స్ రెండు మండలాలకు కలిపి సకాలంలో సేవలు అందిస్తున్న తరుణంలో కొండగట్టు హైవేపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు ఈ వాహనాన్ని దొంగలమర్రి కేంద్రంగా మార్చాలని అధికారులు తీసుకున్న నిర్ణయం అనాలోచితంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు, హైవేపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు పబ్లిక్ కు సేవలందిస్తున్న వాహనాన్ని తరలించడం కంటే, మరో ప్రత్యేక వాహనాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని పలువురు సూచిస్తున్నారు, ఇక్కడ ఉన్న వాహనం మల్యాల లోనే కాకుండా, ఇప్పటికే హైవే తోపాటు పక్కనున్న పెగడ పల్లి మండలానికి కూడా సేవలందిస్తుందని , అటువంటి అంబులెన్స్ ను తరలించవద్దని కోరుతున్నారు, అధికారులు దొంగల మరి వద్దనే వాహనాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే, సమీపంలోనే ఉన్న కొడిమ్యాల మండల అంబులెన్స్ కూడా వినియోగించుకోవచ్చు, అలా కాకుండా, రెండు మండలాలకు సేవలందిస్తూ న్న మల్యాల అంబులెన్స్ తరలింపు సరికాదని, జిల్లా యంత్రాంగం తరలింపు చర్యలను విరమించుకోవాలని ప్రజలు కోరుతున్నారు, అందుబాటులో ఉన్న అంబులెన్స్ ను తరలిస్తే తమకు ఆపద సమయంలో అన్యాయం జరుగుతుందని అందుకు ఎవరు బాధ్యత వహిస్తారని వారు దర్శిస్తున్నారు,

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని మల్యాల, తక్కలపల్లి 33/11 విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో నెలవారి నిర్వహణ మరమ్మతు పనులు చేపడుతున్నందున ఈనెల 14 శనివారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మల్యాల విద్యుత్ ఏఈ దయానంద తెలిపారు, నిర్వహణ పనుల లో భాగంగా ఆయా ఉప కేంద్రాల పరిధిలోని మల్యాల, ముత్యంపేట, రాజారం, నూక పల్లి ,మల్యాల క్రాస్ రోడ్, తక్కలపల్లి, మ్యాడం పల్లి, మానాల గ్రామాలలో వినియోగదారులతోపాటు విద్యుత్ వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని, వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు

# మహాశివరాత్రి జాతరకు 1200 మందితో భారీ పోలీస్ బందోబస్తు

## జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

వేములవాడ, ప్రభాతవార్త:





దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో జరగనున్న మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ పరిధిలోని మహారాజా ఫంక్షన్ హాల్‌లో వివిధ జిల్లాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే విధి నిర్వహణపై కీలక దిశానిర్దేశం చేశారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుండి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం కల్పించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1200 మంది పోలీస్ సిబ్బందితో నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.దేవస్థానం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్లు పాటించేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ఓపికతో భక్తులకు సలహాలు, సూచనలు ఇస్తూ వారి మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని, అందరూ సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా భక్తజన సందోహం ఎక్కువగా ఉన్న చోట దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా అరికట్టేందుకు క్రైమ్ పార్టీలు నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ పేర్కొన్నారు. జాతరలో మహిళల రక్షణ కోసం షీ టీమ్ బృందాలు సివిల్ డ్రెస్సుల్లో అందుబాటులో ఉంటాయని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీగా వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా పట్టణంలో ప్రత్యేక రూట్ మ్యాప్‌లు సిద్ధం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సరోజిని నాయుడు జయంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గాన కోకిల సరోజినినాయుడు జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్, ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింత హరిష్మా, ఎగొళం మాదవి, యాస నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశీరెడ్డిపల్లి పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎగ్జిబిషన్

చందుర్తి ప్రభాతవార్త:

చ్తందుర్తి మండలం ఆశీ రెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సరోజిని నాయుడు జయంతి సందర్భంగా స్టేట్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే పురస్కరించుకొని ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎగ్జిబిషన్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి ఒరుగంటి వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో రాణించడానికి ఆంగ్ల భాష ఒక శక్తివంతమైన సాధనమన్నారు. ఆంగ్ల భాషకు డిమాండ్ పెరుగుతూ ఉందన్నారు.విద్యార్థులు ఇంగ్లీష్ భాషకు సంబంధించిన ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. ఆంగ్లంలో చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకొని గొప్పగా రాణించాలన్నారు. సరోజినీ నాయుడు వంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధురాలు ఆంగ్ల భాషను ఆయుధంగా మలచుకుని భారత స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి నిచ్చారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ నైపుణ్యాలకు సంబంధించిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయులు సంపతి రమేష్, అర్చిత, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.



## వేములవాడలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :



వేములవాడలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది ఇందులో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ మరియు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## మహా శివరాత్రికి మెట్‌పల్లి డిపో నుండి ప్రత్యేక బస్సులు

### -మెట్ పల్లి డిపో మేనేజర్ సరస్వతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా మెట్ పల్లి ఆర్టీసీ డిపో నుండి నేరుగా వేములవాడకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మెట్ పల్లి డిపో మేనేజర్ సరస్వతి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా మెట్ పల్లి నుంచి వేములవాడకు నేటి నుండి ఈనెల 16 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. ఒకరికి రూ.150 చార్జీ ఉంటుందన్నారు. ఈ ప్రత్యేక బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి ్మ పథకం వర్తిస్తున్నట్లు ఆమె తెలిపారు. మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, ఖానాపూర్, కమ్మర్పల్లి, భీంగల్ మండలాల చెందిన ప్రయాణికులు ఈ ఆకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వేములవాడ వార్త

## రాష్ట్రస్థాయి సీఎం కప్‌కు తైక్వాండో బాలికల ఎంపిక

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు తైక్వాండో బాలికలు ఎంపికైనట్లు కోచ్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో సీఎం కప్ పోటీలలో కనగర్తి జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన పుట్ట శరణ్య,మోతె వైష్ణవి లు పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో తైక్వాండో కోయర్గి లో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ఈనెల 18, 19న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని కోచ్ తెలిపారు. బంగారు పతకాలు సాధించిన బాలికలను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి రాందాస్, హెచ్ఎం వినోద్ కుమార్, సర్పంచ్ స్వామి దాస్ లు అభినందించారు.

## రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామంలో రైతులకు పకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు 125 ఫార్మర్ సెలెక్ట్ చేసి వారికి సాయిల్ శాంపిల్ తీశారు సి ఆర్ పి మహిళా సంఘాల లీడర్ను సెలెక్ట్ చేశాం వారికి ముందుగా శిక్షణ ఇచ్చి 125 ఎకరాలలో రైతులకి పకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుంది ఇందులో ఏవో వినీత రెడ్డి మరియు ఏఈఓ దీపిక సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ బుర్ర రేణుక మమత బొల్లారం గ్రామ రైతులు పాల్గొన్నారు

## హనుమాజీపేట సాయిబాబా ఆలయానికి కిలోన్నర గుడిగంట బహూకరణ

### -భక్తి చాటుకున్న కోడం ప్రసాద్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో శుక్రవారం భక్తి ప్రపత్తుల మధ్య ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు తన ఇష్ట దైవమైన సాయిబాబా పై ఉన్న భక్తితో కోడం ప్రసాద్ ఆలయానికి ఒకటిన్నర కిలోలు ఉన్న గుడిగంటను ఆలయ కమిటీకి మరియు పూజారికి అందజేశారు అనంతరం ఆలయ పూజారి ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం చేసి వేద నిర్వచనం చేశారు సాయిబాబా కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా కోడం ప్రసాద్ కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుకోడం వేణు కోడం రవి విజయ్ కోడం ప్రవీణ్ పాల్గొన్నారు

# కట్టు దిట్టమైన ఏర్పాట్లు మధ్య ముగిసిన కౌంటింగ్

## ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు పూర్తి చేసిన కమిషనర్‌ను అభినందించిన కలెక్టర్

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని పకడ్బందీగా ప్రశాంతంగా అధికారులు పూర్తి చేశారు. ఉదయం ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభం నుండి ఫలితాలు వెల్లడి పూర్తి అయ్యేవరకు ఎన్నికల సిబ్బంది ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పకడ్బందీగా నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల సిబ్బంది అందరిని సమన్వయ పరుచుకుంటూ వారికి ఎలాంటి సమస్య ఏర్పడకుండా దగ్గరుండి కమిషనర్ చూసుకున్నారు. మంథని మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని



పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన మున్సిపల్ కమిషనర్ మనోహర్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు ప్రశాంత వాతావరణంలో జరగడంతో పోలీసులు, అధికారులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# మంథని మున్సిపల్ హస్తగతం

**-13 స్థానాలకు 11 స్థానాలు కైవసం**

**-సంబరాల్లో మునిగిపోయిన కాంగ్రెస్ శ్రేణులు**



మంథని ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం లో 13 కౌన్సిలర్ స్థానాలకు 11 స్థానాలను భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఒక స్థానం లో టిఆర్ఎస్ మరో స్థానంలో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి విజయం సాధించారు. వీరిలో 1వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి కుర్రు లింగయ్య బిఆర్ఎస్ అభ్యర్థి గంధం ఆంజనేయులు పై 221 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నూకల కమల్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆరేపల్లి కుమార్ పైన 212 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 3వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మాచిడి రాజు గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీపతి బానయ్య పై 43 ఓట్ల మెజార్టీతో విజయ సాధించారు. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థి సింగరపు కిష్టయ్య 214 ఓట్లు సాధించటం విశేషం. నాలుగవ వార్డులో ఎరుకల స్రవంతి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పైన 164 మెజార్టీతో విజయం సాధించారు. 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి సమీప బీజేపీ అభ్యర్థి బోయిన నారాయణ పై 53 ఓట్ల తేడాతో విజయ సాధించారు. 6వ వార్డులో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పోతరవేన శ్రీలత క్రాంతి కుమార్ కాంగ్రెస్ అభ్యర్థి పోలు రజిత పై 474 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి జంబోజు శ్రీమతి ఇండిపెండెంట్ అభ్యర్థి ఇనుముల విజేత పైన 63 ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు. 8 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి లైశెట్టి రజిత బిఆర్ఎస్ అభ్యర్థి పై 362 ఓట్ల మెజార్టీతో విజయ సాధించారు. 9 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మార్పక నిహారిక బిఆర్ ఎస్ అభ్యర్థిపై 327 ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు. 10 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పెంటరీ రాజేందర్ (రాజు) బిఆర్ఎస్ అభ్యర్థి బండారి సమ్మయ్య పై 396 మెజార్టీతో విజయం సాధించారు. 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్ బిఆర్ఎస్ అభ్యర్థి పుప్పాల తిరుపతి పై 270 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 12 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వేముల లక్ష్మి బిఆర్ఎస్ అభ్యర్థి పై 202 ఓట్ల మెజార్టీతో విజయ సాధించారు. 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లంకి వంశీ బిఆర్ఎస్ అభ్యర్థి విజయకుమార్ పై 264 ఓట్ల మెజార్టీతో సాధించారు. కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు శుక్రవారం పట్టణంలో భారీ విజయోత్సవ



ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నుండి ర్యాలీ అంబేద్కర్ చౌక్, శ్రీపాదచౌక్ , గాంధీ చౌక్ మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ చేరుకుంది. ఈ ర్యాలీలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. గెలిచిన అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ నాయకులు నృత్యాలు చేశారు. గెలిచిన అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ , కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల , సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ మండల అధ్యక్షుడు సెగ్గెం రాజేష్ తో పాటు పలువురు గెలిచిన అభ్యర్థులను అభినందించారు.

# త్రాగునీటిపై అధికారులతో సమీక్ష సమావేశం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం గాజులపల్లి గ్రామంలో సర్పంచ్ కరెంగుల సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారంగ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై ఆర్డబ్ల్యూఎస్ (గ్రామీణ నీటి సరఫరా) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో బోర్‌వెల్ల పనితీరు, ఓవర్‌హెడ్ ట్యాంకుల స్థితి, పైప్‌లైన్ లీకేజీలు, నీటి సరఫరా సమయాలు వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, వాటర్ మ్యాన్ కనుకయ్య, తదితరుల పాల్గొన్నారు.

# మంథని వార్త



## మంథని పట్టణ ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు

**–పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో పట్టం కట్టడం పట్ల ఐటి మంత్రి శ్రీధర్ బాబు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అభివృద్ధినీ మరింత వేగవంతంగా చేయడానికి ప్రజలు సహకరించారని అన్నారు. మంథని మున్సి పాలిటీ లో 13 వార్డులకు 11 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని అన్నారు. అభివృద్ధి అంటే మాటల్లో కాదని చేతుల్లో చూపెట్టాలని ఆయన అన్నారు.పట్టణ ప్రజలు మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీకి అప్పగించడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి సహకరించిన పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మంథని పట్టణం అభివృద్ధిలో దూసుక వెళ్ళటం ఖాయం అన్నారు.

## పలు అభివృద్ధి సంక్షేమం కోసం స్థలం కేటాయించాలని జిఎం కు వినతి

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమం కోసం స్థలం కేటాయించాలని సిం గరేణి ఆర్ జి త్రీ జిఎం సుంకర మధు సూదన్ కు శుక్రవారం గ్రామ సర్పంచ్ చిందం మహేష్ వినతిపత్రం అంద జేశారు.పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో 1986 సంవత్సరంలో సుమారు 420 ఎకరాల భూమిని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకోవడం జరిగిందని, గ్రామ అభివృద్ధి మరియు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొంత భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గ్రామం లో ఫంక్షన్ హాల్ మహిళ సంక్షేమ భవనం నిర్మాణం కోసం భూమి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ముఖ్యంగా గ్రామంలో వివాహాలు మరియు ఇతర శుభకార్యాలు నిర్వహించడానికి తగిన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున ఫంక్షన్ హాల్ నిర్మాణం జరిగితే ప్రజలకు తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రవేశం అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అలాగే మహిళల కోసం సంక్షేమ భవనం నిర్మాణం జరిగితే స్వయం సహాయక సంఘాలు సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు అవగాహన సదస్సులు మహిళా అభివృద్ధికి సంబంధించిన ఠకార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని ఇది గ్రామ మహిళల సామాజిక ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని కావున పన్నూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థలం కేటాయించాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం

### 15 వార్డ్ లకు 15 కైవసం పోటీ ఇవ్వని ప్రతి పక్షాలు

### కొన్ని చోట్ల మూడో స్థానంలో బి ఆర్ ఎస్

**ధర్మపురి,ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఫలితాలు వెలుపడగా ధర్మపురి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మున్సిపల్ పరిధిలో 15 వార్డ్ లు ఉండగా 15 చోట్ల కాంగ్రెస్ విజయం సాధించింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓట్ల లెక్కింపు నిర్వహించగా, 15 వార్డ్ లకు సంబంధించి ఒక్కో రౌండ్ లో 5 వార్డుల చొప్పున 3 రౌండ్లు గా ఓట్లను లెక్కించారు.కాగా ప్రతి రౌండ్ లోని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి,15 కు 15 సీట్లు కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఏ ఒక్క వార్డ్ లో సైతం గట్టి పోటీ ఇవ్వలేకపోయారు. కొన్ని వార్డ్ లలో బిజెపి ద్వితీయ స్థానంలో నిలువగా,బిఆర్ఎస్ అభ్యర్థులు మూడో స్థానంలో సరిపెట్టుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి ప్రతిపక్ష పార్టీ అయినా కాంగ్రెస్ 7 వార్డ్ లలో విజయం సాధించింది. గత ఎన్నికల లాగే ప్రస్తుతం ఉన్న ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీకి కొన్ని సీట్లైన వస్తాయని అటు బి ఆర్ ఎస్ నాయకులతో పాటు సాధారణ ప్రజలు సైతం భావించారు.కానీ ఎవరి అంచనాలకు అందకుండా ధర్మపురి పట్టణ ప్రజలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ప్రతి వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారు. అన్ని వార్డ్ లలో ఒకే పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం రాష్ట్ర చరిత్రలో ఇది మొట్టమొదటిదని స్థానికులు చర్చించుకుంటున్నారు.ఏదేమైనా మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తోపాటు స్థానిక కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, ప్రతిపక్ష పార్టీలకు మాత్రం జీర్ణించుకోలేని విధంగా మారినట్లు తెలుస్తుంది.

## ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు వీరే

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడగా, 15 వార్డ్లకు గాను 15 వార్డ్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 1వ వార్డ్ లో అయ్యోరి వేణుగోపాల్ విజయం సాందించా,2 వ వార్డ్ లో సంగనభట్ల సంతోషి,3 వ వార్డ్ లో ఇందారపు రామన్న ,4 వ వార్డ్లో కొమి`రెల్లి పవన్ కుమార్,5 వ వార్డ్ లో వేముల నాగలక్ష్మి ్మ,6 వ వార్డ్ లో ముదుసుల ప్రశాంత్,7 వ వార్డ్ లో వంకుడోత్ విజయ్ బాబు,8 వ వార్డ్ లో జంజిరికాని సువర్ణ,9 వ వార్డ్ లో వీరవేణి నాగలక్ష్మి,10 వ వార్డ్ లో సంగి ఆనంద్,11 వ వార్డ్ లో జక్కు పద్మ,12 వ వార్డ్ లో చుక్క సంధ్యారాణి,13 వ వార్డ్ లో చీపిరిశెట్టి రాజేష్,14 వ



ఎా ంగ్డ లో
వేముల రమాదేవి,15 వ వార్డ్ లో వొజ్జల లక్ష్మణ్ లు విజయం సాధించారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై మహిళా సాధికారత బృందం అవగాహన

**బుగ్గారం ప్రభాతవార్త :**



జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం బృందం నిర్వహిస్తున్న బాల్యవిహావ్ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుగ్గారం మండలం యశాంత్‌రావుపేట గ్రామ సభలో, అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల దుష్పరిణామాలపై గ్రామస్థులు, విద్యార్థులకు విస్తృతంగా వివరించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం బృందం మాట్లాడుతూ లింగ సమానత్వం ప్రాముఖ్యత, లింగ వివక్షత నిర్మూలన అవసరాన్ని వివరించారు. మగ పిల్లలలో సమానత్వ భావన పెంపొందించాల్సిన బాధ్యత కుటుంబాలపై ఉందని పేర్కొన్నారు. మహిళల రక్షణకు అమల్లో ఉన్న చట్టల పై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో మానసిక ఆరోగ్య సమస్యలు, చదువులో ఒత్తిడిని అధిగమించే మార్గాలపై సూచనలు అందించారు.అదేవిధంగా భేటీ బచావో భేటీ పడవో పథకం లక్ష్యాలను వివరించి, ప్రతి బాలికను చదివించడం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆడపిల్లల ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాలు, సమాజ అభివృద్ధిలో వారి పాత్రను వివరించారు. మహిళా హక్కులు, చట్టపరమైన రక్షణలు, కెరీర్‌లో ఎదగడానికి మార్గాలపై మార్గనిర్దేశం చేశారు.పిల్లల రక్షణ కోసం అమల్లో ఉన్న చట్టలను వివరించారు. సఖి కేంద్రం అందించే సేవలు, సైబర్ నేరాల నివారణ చర్యలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. సఖి మహిళ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్లను తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్షి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజన్న, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి అధికారులు, పాఠశాల హెడ్‌మాస్టర్, యాజమాన్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, సఖి బృందం శారద తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలి

## కేజీబీవీ ప్రత్యేకాధికారిణి జి. స్వప్న

**ముత్తారం, ప్రభాతవార్త:**



విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు బాటలు వేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేకాధికారిణి జి. స్వప్న సూచించారు. ముత్తారం కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రత్యేకాధికారిణి జి. స్వప్న జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులు కష్టపడి చదివి తమ కలలను నిజం చేసుకోవాలన్నారు. సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థినులకు పరీక్షల ప్రిపరేషన్‌పై పలు సూచనలు చేశారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల చేస్తున్న కృషిని తల్లిదండ్రులు కొనియాడారు. తోటి విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించగా, సీనియర్ విద్యార్థినులకు ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలుపుతూ వీడ్కోలు పలికారు. ఈ వేడుకలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులకు కంటి పరీక్షలు

**బుగ్గారం ప్రభాతవార్త:**



బుగ్గారం మండలంలోని బుగ్గారం, గోపులాపూర్, సిరికొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు శుక్రవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 269 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్యాధికారి తిరుపతి తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళ జోడు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ఉమా మహేశ్వరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ సి ఆర్ పి పురుషోత్తం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవముగా శివపార్వతుల కళ్యాణం

**వెల్గటూర్ ప్రభాతవార్త :**




మండల కేంద్రంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ అమరేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణమును వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు , ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, భక్తుల సమక్షంలో ఘనంగా శోభయాత్ర నిర్వహించారు , ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారి గంగాధర్ , స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి , పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**రామగిరి ప్రభాతవార్త:**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కమాన్ పూర్ కేడీసీసీ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కేవైసీ, సైబర్ నేరాలు, ఇన్సూరెన్స్ సౌకర్యం, భద్రతా వంటి అంశాల పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ సరోజిని, ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్ , పిఎసిఎస్ సెక్రటరీ సంతోష్ కుమార్, వార్డు సభ్యులు సోప్పరి సంతోష్ , ఇరుగురాల రాజు, వేముల సత్యనారాయణ బ్యాంకు సిబ్బంది, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు ముస్తాబయిన భీమన్న ఆలయం

- నేటి నుంచి 3 రోజుల పాటు ఉత్సవాలు
- కోటి 96లక్షలతో ఏర్పాట్లు
- 4లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం భీమన్న ఆలయంలో నేటి నుంచి 3 రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు భీమేశ్వర ఆలయం ముస్తాబయ్యింది. మెరుగైన సౌకర్యాలతో అత్యంత వైభవంగా జాతరను నిర్వహించేందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో ఆలయ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పార్కింగ్ ఏరియా, జాగారాలు చేసే ప్రాంతం, క్యూలైన్లు క్రమబద్ధీకరించారు. గతం కంటే ఈ సారి భక్తులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా పనులు జరుగుతున్నాయి. ఆలయానికి ఆ పట్టణం చుట్టూ ఉన్న ఆహ్వాన ద్వారాలకు రంగులు అద్దారు. ఈ సారి సమ్మక్క సారలమ్మ జాతర ముందే అయిపోవడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లను చేస్తున్నారు.



### 4 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా...

మహాశివరాత్రి జాతరకు ఈ సారి నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని ఆలయ అధికారులు అంచనా వేశారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించే విధంగా పనులు జరిగాయి. లడ్డూ ప్రసాదాలు గతం కంటే ఎక్కువగా తయారు చేసేందుకు లడ్డూ ప్రసాద విభాగం అధికారులకు ఈఓ ఆదేశాలు జారీ చేయగా, 3లక్షల లడ్డూలను సిద్ధం చేశారు. భక్తులకు ఆలయానికి వచ్చేందుకు వీలుగా సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. పార్కింగ్ ప్రదేశంలో జాగారాలు చేసే భక్తుల కోసం చలువ పందిళ్లు వేశారు. జాతరకు మూడు రోజుల ముందే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

### కోటి 96లక్షలతో ఏర్పాట్లు

ఈసారి మహాశివరాత్రి జాతరకు ప్రభుత్వం కోటి 96లక్షలతో ఏర్పాట్లను చేస్తుంది. వసతులు నచ్చి భక్తులు మెచ్చేలా అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తూ ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులను జాతరకు నడుపుతున్నారు. వసతి గదులు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శానిటేషన్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తూ స్వాగత తోరణాలను సిద్ధం చేశారు. వేసవి కాలం దృష్ట్యా కూలర్లను ఏర్పరచారు. మొబైల్ టాయిలెట్లను అందుబాటులో ఉంచారు. జాతరకు వచ్చే అన్ని దారులలో గుంతలు లేకుండా మట్టితో చదును చేశారు.

# మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ హవా

- పది స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ
- చెరో ఆరు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్
- నలుగురు స్వతంత్ర అభ్యర్థుల విజయం
- చైర్మన్ ఎన్నికల్లో స్వతంత్రులే కీలకం.
- మున్సిపల్ చైర్మన్ పై బీజేపీ గురి..??

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల్లో జాతీయ పార్టీ అయిన బీజేపీ తన హవా చూపించింది. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపాలిటీలో ఏకంగా 10 స్థానాల్లో ఘన విజయం సాధించి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి పావులు కదుపుతోంది..! గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కంటే ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ఏకంగా 10 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల మెట్ పల్లిలో సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మొత్తం 26 వార్డుల్లో బీజేపీ 10 స్థానాల్లో గెలుపొందింది. అధికార పార్టీ అయినా కాంగ్రెస్ ఆరు స్థానాల్లో, బీఆర్ఎస్ పార్టీ ఆరు స్థానాలు సాధించగా నలుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు.

### గెలుపొందిన అభ్యర్థులు...

ఒకటో వార్డు నుంచి ఓంకారి నవీన్ (కాంగ్రెస్), రెండో వార్డు జక్కం లక్ష్మి ౖ (బీఆర్ఎస్), మూడో వార్డు బత్తుల నరేష్ (కాంగ్రెస్), నాలుగో వార్డు పందిరి రమేష్ (స్వతంత్ర), ఐదో వార్డు పుడుకారం దివ్య కిషోర్ రెడ్డి (బీజేపీ), ఆరో వార్డు బంగారు కాళ్ల నీరజ (బీఆర్ఎస్), ఏడో వార్డు ధర్మపురి స్వరూప (బీజేపీ), ఎనిమిదో వార్డు దీవకొండ మానస (బీఆర్ఎస్), తొమ్మిదో వార్డు నుండి బొడ్ల వసుధ నాగేష్ (బీజేపీ), పదో వార్డు నునుగొండ నరేష్ (కాంగ్రెస్), 11వ వార్డు రెబ్బాసు మహేష్ (స్వతంత్ర), 12వ వార్డు సుమాయ తబుస్సుమ్ (స్వతంత్ర), 13వ వార్డు గుడికందుల అజయ్ (కాంగ్రెస్), 14వ వార్డు నుంచి దొనికెల శిరీష నవీన్ (బీజేపీ), 15వ వార్డు నుంచి అరిగెల శిరీష రాకేష్ (బీజేపీ), 16వ వార్డు నుండి అరిసె వనజ మురళీ (బీజేపీ), 17వ వార్డు నుండి మైలారపు లింబాద్రి (కాంగ్రెస్), 18 వ వార్డు నుండి చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, 19వ వార్డు నుంచి బొడ్ల ఆనంద్ (బీజేపీ), 20వ వార్డు నుంచి మాసుల ప్రవీణ్ (కాంగ్రెస్), 21వ వార్డు నుంచి కాజా అజీముద్దీన్ (స్వతంత్ర), 22వ వార్డు అంగడి పురుషోత్తం (బీఆర్ఎస్), 23వ వార్డు నుంచి కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్ (బీజేపీ), 24వ వార్డు నుంచి పూదరి జ్యోతి (బీఆర్ఎస్), 25వ వార్డు నుంచి ఆశ్ర ఫర్హీన (బీఆర్ఎస్), 26వ వార్డు నుంచి బొడ్ల రమేష్ (బీజేపీ) తరపున విజయం సాధించారు.

### మున్సిపల్ చైర్మన్ పై బీజేపీ గురి..??

మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో పది స్థానాల్లో విజయం సాధించిన





భారతీయ జనతా పార్టీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి అవసరమైన పావులు కదుపుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా ఏకంగా 10 స్థానాలు సాధించడం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి మ్యాజిక్ ఫిగర్ 14 ఉండగా స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినవారు చైర్మన్ స్థానం ఎంపికలో కీలకం కానున్నారు. స్వతంత్ర అభ్యర్థులు మద్దతు ఇచ్చినవారు లేదా, అధికార పార్టీ కాంగ్రెస్ కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి..! మరో రెండు, మూడు రోజుల్లో చైర్మన్ స్థానం భర్తీ కానుంది.

# పెద్దపల్లి పురపాలక పీఠం 'మల్లన్న'కే !

- అనుభవానికి పట్టాభిషేకం..
- దాదాపు ఖరారైన కాంగ్రెస్ వ్యూహం
- ఎమ్మెల్యే విజయ రమణా రావు ఆశీస్సులు మెండు..
- ఇప్పటికే క్యాంపునకు కౌన్సిలర్లు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠంపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. భారీ మెజార్టీతో విజయఢంకా మోగించిన కాంగ్రెస్ పార్టీ, తన చైర్మన్ అభ్యర్థిగా అనుభవజ్ఞుడైన నూగిళ్ల మల్లన్న పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. గతంలో వైస్ చైర్మన్‌గా పనిచేసిన అపార అనుభవం, నియోజకవర్గ నాయకత్వంతో ఉన్న దృఢమైన సంబంధాలు మల్లన్నను చైర్మన్ రేసులో అగ్రభాగాన నిలబెట్టాయి. అనుభవమే గెలుపు మంత్రంనూగిళ్ల మల్లన్నకు మున్సిపల్ పరిపాలనపై పూర్తిస్థాయి పట్టు ఉంది. 2014 నుంచి 2019 వరకు ఎల్లేటి రాజయ్య చైర్మన్‌గా ఉన్న సమయంలో మల్లన్న వైస్ చైర్మన్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం 21వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికైన ఆయన, పట్టణ అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉన్న నాయకుడిగా పేరుపొందారు. ఈ సీనియారిటీయే ఆయనను చైర్మన్ పీఠం వైపు నడిపిస్తోంది.నాయకత్వంతో విడదీయలేని అనుబంధం రాజకీయాల్లో మల్లన్న ప్రస్థానం ఎంతో నిబద్ధతతో కూడుకున్నది. గతంలో టిడిపిలో పనిచేసిన కాలం నుండి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సన్నిహిత సంబంధాలున్నాయి. ఎమ్మెల్యే పూర్తిస్థాయి మద్దతు మల్లన్నకే ఉండటంతో, చైర్మన్ ఎంపికపై పార్టీలో ఏకాభిప్రాయం కుదిరినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.రికార్డు విజయం.. పక్కాగా క్యాంపు రాజకీయాలుమున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 36 వార్డులకు గాను కాంగ్రెస్ 27 స్థానాలను కైవసం చేసుకుని రికార్డు విజయాన్ని నమోదు చేసింది. స్పష్టమైన మెజార్టీ ఉన్నప్పటికీ, ఎటువంటి రాజకీయ సమీకరణాలు తలెత్తకుండా కాంగ్రెస్ అధిష్టానం అప్రమత్తమైంది. గెలిచిన కౌన్సిలర్లను ఇప్పటికే క్యాంపునకు తరలించారు.అధికారిక ప్రకటన ఒక్కటే తరువాయి..సంఖ్యాబలం పరంగా కాంగ్రెస్ తిరుగులేని స్థితిలో ఉండటంతో, చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కేవలం లాంఛనమే కానుంది. మల్లన్న సారథ్యంలో పెద్దపల్లి మున్సిపాలిటీ కొత్త పుంతలు తొక్కుతుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పట్టాభిషేకానికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడటమే ఇప్పుడు మిగిలి ఉన్న ఏకైక అంశం.

# వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో విజేతలు వీరే

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 13, బిజెపి 8, బిఆర్ ఎస్ 5, ఇండిపెండెంట్లు ఇద్దరు గెలిచారు. వార్డుల వారీగా గెలిచిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డులో సంఘ హన్మవ్వ (కాంగ్రెస్), 2వ వార్డులో ఏనుగు జ్యోతి రెడ్డి (బిఆర్ ఎస్), 3వ వార్డులో గుడిసె సంతోష (కాంగ్రెస్), 4వ వార్డులో తోట రాజు (కాంగ్రెస్), 5వ వార్డులో వాసాల లావణ్య (బిఆర్ ఎస్) విజయం సాధించారు. 6వ వార్డులో కాస శ్రీనివాస్ (కాంగ్రెస్), 7వ వార్డులో టైలర్ శ్రీనివాస్ (స్వతంత్ర), 8వ వార్డులో మైలారాం శ్రీనివాస్ (బిజెపి), 9వ వార్డులో రామతీర్థపు మాధవి (బిఆర్ ఎస్), 10వ వార్డులో సిరిగిరి సంగీత (కాంగ్రెస్), 11వ వార్డులో వెంగల అనిత (బిఆర్ ఎస్) గెలుపొందారు. 12వ వార్డులో రామతీర్థపు కృష్ణవేణి (కాంగ్రెస్), 13వ వార్డులో మూడపల్లి నీలమ్మ (కాంగ్రెస్), 14వ వార్డులో తుమ్ మధు (కాంగ్రెస్), 15వ వార్డులో పుల్కం రాజు (కాంగ్రెస్), 16వ వార్డులో వంగల శ్రీనివాస్ (బిజెపి), 17వ వార్డులో కొండ్లపూ చిన్న ముత్యం (బిజెపి), 18వ వార్డులో కొండా రాజశేఖర్ (కాంగ్రెస్), 19వ వార్డులో కుమ్మరి శిరీష శ్రీనివాస్ (స్వతంత్ర), 20వ వార్డులో కుమ్మరి శంకర్ (బిజెపి), 21వ వార్డులో నరాల శేఖర్ (బిఆర్ ఎస్) విజేతలుగా నిలిచారు. అలాగే 22వ వార్డులో ఇప్పపూల మమత (కాంగ్రెస్), 23వ వార్డులో బోనాల సాగరిక (బిజెపి), 24వ వార్డులో అన్నారం శ్రీనివాస్ (కాంగ్రెస్), 25వ వార్డులో కొక్కుల బాలకృష్ణ (కాంగ్రెస్), 26వ వార్డులో మామిండ్ల అమర్శ (బిజెపి), 27వ వార్డులో రేగుల రేణుక (బిజెపి) మరియు 28వ వార్డులో ప్రతాప హిమబిందు (బిజెపి) విజయం సాధించారు.